సాక్షి 24|7
సూర్యాపేట
గురువారం 4-1-2018

అధ్యయనోత్సవాలు పరిసమాప్తి



యాదాద్రి శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో ఆరు రోజులుగా జరుగుతున్న అధ్యయనోత్సవాలు బుధవారం ముగిశాయి. చివరి రోజు స్వామివారు నిజరూపమైన లక్ష్మీనారసింహుడిగా భక్తులకు దర్శనమిచ్చారు.

-యాదగిరికొండ (ఆలేరు) - వివరాలు 6లో

60 ఏళ్ల సమైక్య పాలనలో

వ్యవసాయ రంగం నాశనం

- ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్
- వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఆ పార్టీకి ఒక్క సీటుకూడా రాదు
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



పేటలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

అరవై ఏళ్ల సమైక్య పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శించారు. పేటలో నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గృహ, పరిశ్రమలతో పాటు మూడున్నరేళ్లలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తోందని పేర్కొన్నారు.

- సూర్యాపేట - వివరాలు 10లో

మినీ FOCUS

ఉపాధి కల్పన

- వివరాలు 11లో

'ప్రాక్టికల్స్'కు

సన్నాహాలు



ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాక్టికల్స్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో సెంటర్లను గుర్తించే ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ప్రయోగ పరికరాలు, రసాయనాలు ఉన్న 55 కళాశాలలను ఇందుకోసం ఎంపిక చేశారు.

- ప్రణాళికలు రూపొందించిన ఇంటర్‌బోర్డు
- జిల్లాలో 55 పరీక్ష కేంద్రాల గుర్తింపు
- ప్రయోగ పరికరాలు, వసతులు కల్పించాలని ప్రైవేట్ యాజమాన్యాలకు ఆదేశం
- పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు
- సిద్ధమవుతున్న ఇంటర్ సైన్స్ విద్యార్థులు
- ఫిబ్రవరి 1 నుంచి ఎగ్జామ్స్

సూర్యాపేటటౌన్ : వచ్చే నెల 1వ తేదీనుంచి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ జరగనున్నాయి. వీటిని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు . గుర్తించిన సెంటర్లలో సౌకర్యాలు కల్పించాలని యాజమాన్యాలను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 75 జూనియర్ కళాశాలల్లో 11,142 మంది విద్యార్థులు సెంకడ్ ఇయర్ చదువుతున్నారు. వీరిలో సైన్స్ విద్యార్థులకు ప్రయోగశాలల్లో నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు.

ఈ ఏడాది సీసీ కెమెరాలు, జంబ్లింగ్ విధానం లేనట్టే..!

ఈ ఏడాది కూడా సీసీ కెమెరాలు, జంబ్లింగ్ - మిగతా 2లో ▶

జిల్లాలో జూనియర్ కళాశాలలు

ప్రభుత్వ కళాశాలలు	7
సోషల్‌వెల్ఫేర్ కళాశాలలు	4
ట్రైబల్ వెల్ఫేర్	1
మోడల్‌స్కూల్ కాలేజీలు	9
ప్రైవేట్ కళాశాలలు	53
ఎయిడెడ్ కాలేజీ	1

మోక్షం..!

- రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్‌లు మంజూరు
- రెండేళ్ల బకాయిలు రూ.25.35లక్షలు విడుదల
- దివ్యాంగుల ఉపకరణాలకు రూ.13లక్షల కేటాయింపు
- ఇక భవిత కేంద్రాలకు మంచిరోజులు

అర్వపల్లి(తుంగతుర్తి) : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత విద్యావనరుల కేంద్రాలకు ఇక మంచి రోజులొచ్చాయి. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్‌లు ఎస్ఎస్ఏ ద్వారా మొత్తం రూ.25,35,000 విడుదలయ్యాయి. దివ్యాంగుల ఉపకరణాల కొనుగోలుకు రూ. 13లక్షల మంజూరయ్యాయి. జిల్లాలోని 23 మండలాలల్లో 23 భవిత విద్యావనరుల కేంద్రాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు 35మంది ఐఈఆర్‌పీలను నియమించారు. ఈ కేంద్రాల్లో 332 మంది దివ్యాంగులు చదువుకుంటున్నారు. వీరిలో మానసిక వైకల్యం, చెవిటి, మూగ, దృష్టి - మిగతా 2లో ▶



భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఆట పాటల ద్వారా చదువు చెబుతున్న ఐఈఆర్‌పీ

నాట్లేస్తున్నం..

- పూర్తిస్థాయిలో నీళ్లివ్వాలంటూ రైతుల వేడుకోలు
- విడతల వారీగానే విడుదల చేస్తామంటున్న అధికారులు
- ఆరుతడి పంటలే వేసుకోవాలని సూచన
- అయోమయంలో సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు రైతాంగం

- వివరాలు 2లో



ప్రభుత్వ భూమి స్వాధీనం

- జెర్రిపోతులగూడెంలో భూ దందాపై సాక్షిలో కథనం
- స్పందించిన రెవెన్యూ అధికారులు.. గ్రామంలో సర్వే

- చిలుకూరు(కోదాడ) - వివరాలు 16లో

నాట్లేస్తున్నాం..

- పూర్తిస్థాయిలో నీళ్లివ్వాలంటూ రైతుల వేడుకోలు
- విడతల వారీగానే విడుదల చేస్తామంటున్న అధికారులు
- అయోమయంలో సాగర్ ఆయకట్టు రైతాంగం

కోదాడరూరల్ :

సాగర్ ఆయకట్టులో రైతులు నీటి విడుదల ప్రారంభం కాకముందు నుంచే యాసంగి పనుల్లో నిమగ్నమయ్యారు. సాగర్‌లోకి నీరు చేరడంతో యాసంగి పంటకు నీటి కొదవదని..ఇక వరినాట్లు పెట్టుకోవచ్చనే ఆశతో సాగుకి సమాయత్తమయ్యారు. కానీ..అధికారులు మాత్రం సాగర్ నీటిని విడుదల చేసేది వరి సాగుకి కాదని ఆరుతడి పంటలకు మాత్రమేనని అదికూడా విడతల వారీగా ఇస్తామని చావుకబురు చల్లగా చెప్పారు. దీంతో రైతులు అయోమయంలో పడ్డారు. కానీ కొందరైతే వరి సాగువైపే మొగ్గుచూపుతున్నారు. అధికారులు గతంలో కూడా ఇలాగే అన్నారని.. కానీ.. వరినాట్లు పెట్టిన వారు లాభపడ్డారని పెట్టని వారు నష్టపోయారని రైతులు అంటున్నారు.

విడుతల వారీతో ఇబ్బందులు..

ప్రస్తుతం ఆయకట్టులో రైతులు వరి నాట్లతో బిజీబిజీగా ఉన్నారు. నాట్లు పూర్తి కావాలంటే జనవరి చివరి వరకు పడుతుంది. ఈ సమయంలో నీటిని విడతల వారీగా వదలడంతో దున్నిన దుక్కులు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక పెట్టిన నాట్లు కూడా పులకలు(10 రోజుల వరకు ఇచ్చేతడులు) తిరగక కలుపు పెరుగుతుందని రైతులు వాపోతున్నారు. జనవరి చివరి వరకైనా నీటిని విడతల వారీగా కాకుండా పూర్తిస్థాయిలో విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

సందిగ్ధంలో సాగు !

సాగర్ ఆయకట్టు పరిధిలోని కోదాడ, హుజూర్ నియోజకవర్గాల్లోని 86వేల ఎకరాల వరిసాగు చేసే రైతులు వారబందీతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పరిధిలోని కోదాడ, చిలుకూరు, హుజూర్‌నగర్, మేళ్లచెర్వు, మఠంపల్లి మండలాల రైతులు వారబందీ పద్ధతిన నీటి విడుదలతో తీవ్ర సందిగ్ధంలో ఉన్నారు.

ఆయకట్టులో ఆరుతడి ఏంటి?

సాగర్ ఆయకట్టులోని భూములన్నీ మడులుగా ఉన్నాయని.. ఈ భూముల్లో ఆరుతడి పంటలు పండించడం ఎలా సాధ్యమవుతుందని రైతులు ప్రశ్నిస్తు న్నారు. ఖరీఫ్‌లో పెసర, కంది, జొన్న వంటి పంటలు సాగు చేసుకోవడానికి వీలుంటుందని ఇప్పుడు వాటిని సాగు చేసిన సరైన దిగుబడి రాదని భావి స్తున్నారు. అయినా సాగర్‌లో గతంలో 530 అడుగుల వరకు నీరు న్న ఓ పంటకు పూర్తిస్థాయిలో నీరు ఇచ్చారని ప్రస్తుతం 550 అడుగుల పైగా నీరు ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం ఆరుతడి పంటలకు మాత్రమే ఇస్తామనడం ఏంటని రైతులు గుర్రుగా ఉన్నారు.



నీటి విడుదల నిలిపివేయడంతో ఎండిన దుక్కి

అరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలి

రైతులు ఈ యాసంగిలో ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలి. దీనిపై గ్రామాల్లో రైతులకు అవగాహన కూడాకలిగిస్తున్నాం. గతంలో ఎడమ కాల్వకు 40 టీఎంసీల నీటి విడుదల ఉండేది. ప్రస్తుతం కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు నీటిపై లెక్కలు వేసి 25 టీఎంసీలు మాత్రమే వాడుకోవాలని తెలిపింది. దీంతో ఆరుతడి పంటలకు మాత్రమే నీరు ఇవ్వాల్సి వస్తుంది. ఏప్రిల్ మొదటి వారం వరకు విడతల వారీగా నీటి విడుదల ఉంటుంది.

– చంద్రశేఖర్, ఎన్‌ఎస్పీ డీఈ, హుజూర్‌నగర్

పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలి



సాగర్ నీటిని విడతల వారీగా కాకుండా పూర్తిస్థాయిలో విడుదల చేయాలి. వానాకాలం కూడా నీరు రాక పంటలు పండలేదు. ఇప్పుడైనా నీటిని ఇస్తే వరి సాగు చేసుకుంటాం.

– వెంకటయ్య, తమ్మరబండపాలెం

మోక్షం..!

మొదటి పేజీ తరువాయి

లోపం తదితర సమస్యలతో ఇబ్బంది పడే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారు. ఇందులో దివ్యాంగులకు ఆటపాటల ద్వారా బోధన, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరపీ చేస్తుంటారు. ఈ ఫిజియోథెరపీకి తమ పిల్లలను తీసుకురావడానికి తల్లిదండ్రులకు నెలకు రూ.250చొప్పున రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్‌లు ఇస్తున్నారు. అయితే ఈ భవిత కేంద్రాలకు రెండేళ్ల నుంచి సరైన నిధులు రాక ఏదో మొక్కుబడిగా నడిపిస్తున్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు రాకపోవడం, ఫిజియోథెరపీకి తీసుకురావడానికి అయ్యే రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్‌లు రాకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కేంద్రాలకు పంపడానికి ఆసక్తి కనబరచడంలేదు. రెండేళ్ల నుంచి పిల్లల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోంది.

జిల్లాకు రూ.25,35,000 మంజూరు

గత ఏడాదికి సంబంధించి 2016–17 సంవత్సరానికిగాను భవిత కేంద్రాల్లో చదివే 332మంది దివ్యాంగులకు రవాణాభత్యం కింద ఒక్కో విద్యార్థికి నెలకు రూ.250 చొప్పున రూ.8,30,000, 2017–18 సంవత్సరానికి గాను 309 మందికి నెలకు రూ.250చొప్పున రూ.7,62,500, అలాగే ఎస్కార్ట్ అలవెన్స్ కింద 2016–17 సంవత్సరానికి గాను 197మందికి నెలకు రూ.250 చొప్పున రూ.4,92,500, 2017–18 సంవత్సరానికి గాను 180మందికి నెలకు రూ.250 చొప్పున రూ.4,50,000లను మంజూరు చేశారు. మొత్తంగా రెండేళ్లకు గాను రవాణా భత్యం కింద రూ.15,92,500, ఎస్కార్ట్ అలవెన్స్ కింద రూ.9,42,500 మొత్తం రూ.25,35,000 విడుదల చేసింది.

ఉపకరణాలకు రూ.13లక్షలు..

జిల్లాలోని పాఠశాలల్లో చదివే దివ్యాంగుల్లో ఉపకరణాలు అవసరమయ్యే 156మందిని గుర్తించారు. వీరికి ఉపకరణాలు ఇవ్వడం కోసం నిధులు విడుదల అయ్యాయి. రూ.13లక్షలతో వివిధ రకాల ఉపకరణాలు ట్రైసైకిళ్ళు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, రూలేటర్లు ఇలా వారికి అవసరమైనవి కొనుగోలు చేస్తారు.

170 మంది ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

భవిత కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఉపాధ్యాయులకు కూడా ట్రైనింగ్ ఇస్తున్నారు. జెడ్పీహెచ్‌ఎస్‌లలో చదువు చెప్పే 110మంది, పీఎస్‌లలో పనిచేసే 60మంది ఉపాధ్యాయులు మొత్తం 170మందికి శిక్షణ ఇస్తున్నారు. అయితే దివ్యాంగులు ఎక్కువగా చదివే పాఠశాలల్లో మాత్రమే ఒక్కో ఉపాధ్యాయుడికి ఎస్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వతలపెట్టారు. జిల్లాలో ఫిజియోథెరపిస్టుల కొరతను తీర్చితే భవిత కేంద్రాలు సాఫీగా నడవనున్నాయి.

రవాణా, ఎస్కార్ట్ భత్యం మంజూరు

రెండేళ్ల నుంచి భవిత విద్యాకేంద్రాలకు రావాల్సిన రవాణా, ఎస్కార్ట్ అలవెన్స్‌లు రూ.25లక్షలు మంజూరయ్యాయి. నెలకు రూ.250చొప్పున రెండేళ్ల నుంచి రావాల్సిన బకాయిలను త్వరలో దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులకు చెల్లిస్తాం. అలాగే ఉపకరణాలకు రూ.13లక్షలు మంజూరు కాగా అవసరమైన పరికరాలు కొనుగోలు చేస్తున్నాం. ఫిజియోథెరపిస్టుల కొరతను తీరుస్తున్నాం.

– గోనె రవి, ఎస్‌ఎస్‌ఏ జిల్లా సెక్టోరియల్ అధికారి

ఈ డిస్ట్రిక్ట్‌మేనేజర్‌ను అభినందించిన కలెక్టర్



దురాజ్‌పల్లి(సూర్యాపేట) : టీ–వాలెట్‌లో లుక్ డిజిథన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిపినందుకు ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎండీ.గఫార్‌ను కలెక్టర్ సురేంద్రమోహన్ బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. గత శనివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో జరిగిన కార్యక్రమంలో గఫార్ .. మీ సేవ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్‌ను కలువగా జిల్లాను మంచి స్థానంలో ఉంచారని ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కేజీబీవీ కొత్త మెనూ ఫ్లెక్సీ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : కస్తూరిబాగాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులకు ఈ నెల నుంచి అందజేస్తున్న కొత్త మెనూకు సంబంధించిన ఫ్లెక్సీని, వారికి అందించే 15 రకాల ఐటమ్స్‌కు సంబంధించిన ఆరోగ్య పరిరక్షణ కిట్, స్ఫూర్తి మాగజీన్‌ను బుధవారం పట్టణంలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు నూతన మెనూ వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటనర్సమ్మ, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త మెనూ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

‘ప్రాక్టికల్స్’కు సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

విధానం లేకుండానే పరీక్షల నిర్వహించనున్నట్లు సమాచారం. ఫిబ్రవరిలో ప్రారంభం కానున్న పరీక్షలకు విద్యార్థులతో పాటు యాజమాన్యాలు సిద్ధమవుతున్నాయి. ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు చర్యలు ప్రారంభించారు. కళాశాల్లో ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. కళాశాలలను పరిశీలించి వసతులు ఉన్నవాటికే మాత్రమే పరీక్షలు నిర్వహించేందుకు అనుమతులు ఇచ్చారు. జిల్లాలో 55 పరీక్ష కేంద్రాలను అధికారులు గుర్తించారు. ప్రస్తుతం గుర్తించిన పరీక్ష కేంద్రాల్లోని ప్రయోగశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆయా కళాశాలల యాజమాన్యాలను ఆదేశించారు.

ఫిబ్రవరి 1 నుంచి 21వరకు ప్రయోగ పరీక్ష

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్ష గడువు సమీపిస్తున్న నేపథ్యంలో కళాశాలల యాజామాన్యాలు సైతం అప్రమత్తమవుతున్నాయి. ఇప్పటి వరకు కొన్ని ప్రభుత్వ, ప్రై వేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ప్రయోగాలు చేయించలేదు. రసాయనాలు, ఇతర ఖర్చులు అవుతాయనే ఆలోచనతో ఇలా చేశారు. ప్రస్తుతం ముఖ్యమైన అంశాలను గుర్తించి వాటి ప్రకారం ప్రయోగాలు చేయిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సైతం ఈ ప్రక్రియను ప్రారంభించారు. సిలబస్ పూర్తి అవడంతో విద్యార్థులకు కేవలం ప్రయోగశాలల్లో నమూనా పరీక్షలు నిర్వహించేందుకే అధ్యాపకులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం పునశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఇంటర్ మార్కుల్లో ప్రయోగ పరీక్షల మార్కులకు సైతం ప్రాధాన్యం ఉండటంతో అటు విద్యార్థులతో పాటు ఇటు యాజమాన్యాలు దృష్టి సారించాయి.

పకడ్బందీగా పర్యవేక్షణ...

జిల్లాలో ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నిర్వహణకు పెద్దగా సమస్య లేకపోయినా ప్రైవేట్ కళాశాలల నిర్వహణపై ప్రధానంగా దృష్టి పెట్టారు. ప్రైవేట్ కళాశాలల కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ లేదా సీనియర్ అధ్యాపకులను పర్యవేక్షణ నిమిత్తం విధులు కేటాయించనున్నారు. వీరితో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, హై పవర్ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను సైతం ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు చేయనున్నారు. అయితే వీటిలో సైన్స్ అధ్యాపకులకే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఎక్కడా ఎలాంటి ఆరోపణలు రాకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

హాజరుకానున్న విద్యార్థులు	
సైన్స్ విద్యార్థులు	: 6,998 మంది
వొకేషనల్ విద్యార్థులు	: 856 మంది

ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

జిల్లాలో ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లకు సూచించాం. ఈ మేరకు పరీక్షలకు సరిపడా సామగ్రి, రసాయనాలను సమకూరుస్తున్నాం. గతంతో పోల్చితే ఇప్పుడు ప్రాక్టికల్స్ నిర్వహణకు నిబంధనలు కఠినతరంగా మారాయి.

– రుద్రంగి రవి, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి

పుత్ర కామేష్టి యాగం పూర్తి



యాగంలో పాల్గొన్న దంపతులు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్ స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్య మాసంలో పుష్యమీ నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔష ధాలు మంచి ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45మంది దంపతులు పాల్గొన్నట్లు చెప్పారు. వారికి యోగాసనాలు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇందులో స్వామీజీతో పాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. వివరాలకు 9248828666 నంబరులో సంప్రదించవచ్చన్నారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.

60 అకౌంట్లు.. రూ.2.86 కోట్లు

మిర్యాల ఏపీజీవీబీ కుంభకోణంలో నలుగురి అరెస్ట్

- రూ.2.86 కోట్లు స్వాహా చేసినట్లు నిర్ధారణ
- ప్రత్యేక బృందంతో విచారణ
- ఫీల్డ్ ఆఫీసరే ప్రధాన నిందితుడు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాస్


కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

మిర్యాలగూడ :

సంచలనం సృష్టించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) కుంభకోణంలో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న తాళ్ల సంతోష్‌కుమార్, అతనికి సహకరించిన బంగారుగడ్డకు చెందిన బత్తిని సోమిదేవి, ఇందిరమ్మ కాలనీకి చెందిన మున్సిపాలిటీలో మెప్మా రిసోర్స్ పర్సన్‌గా పని చేస్తున్న ఆకారపు జానకి, షాబునగర్‌కు చెందిన మున్సిపాలిటీలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్‌గా పనిచేస్తున్న కందిబండ రేవతి అరెస్టయిన వారిలో ఉన్నారు.

వీరితో పాటు మరికొంత మందిని కూడా అరెస్టు చేయనున్నారు. బుధవారం మిర్యాలగూడలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాస్ నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీజీవీబీ బ్యాంకులో డబ్బు కాజేసిన విషయంలో ఇన్‌చార్జ్ మేనేజర్ లావుడ్యా నర్సింహ ఫిర్యాదు మేరకు బ్యాంకు కుంభకోణంపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. 1997–98లో మహిళా సంఘాలు ఏపీజీవీబీలో తెరిచిన ఖాతాలు మూసివేయలేదు. వీటిలో 60 ఖాతాలను ఫీల్డ్ ఆఫీసర్‌గా ఉన్న సంతోష్ మెప్మా, మహిళా సంఘ నాయకురాలు సహకారంలో రీ ఓపెన్ చేశారు. రూ.5 నుంచి 7 లక్షల వరకు రుణం మంజూరు చేసే అధికారం ఫీల్డ్ ఆఫీసర్‌కు ఉండడంతో.. దీన్నే ఆసరాగా చేసుకుని రుణాలు మంజూరు చేశారు. వాటిని ఆయా మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశాడు. ఆ డబ్బును డ్రా చేయడానికి అవసరమైన సంతకాల కోసం మహిళా సంఘాల నాయకురాలు, మెప్మా ఆర్‌పీ, సీఓ సంతోష్‌కు సహకరించారు. రుణాన్ని బ్యాంకు నుంచి డ్రాచేసి ఇచ్చినందుకు గాను మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రూ.5 నుంచి పది వేలు ఇచ్చారు. అందుకు గాను మెప్మా సీఓ రేవతికి రూ.40 లక్షలు, ఆర్‌పీకి రూ.28 లక్షలు, మహిళా సంఘం నాయకురాలు సోమిదేవికి రూ.3.30 లక్షలు ఇచ్చాడు. డబ్బులు డ్రా చేసినందుకు సహకరించిన బినామీ మహిళలకు రూ.3.70 లక్షలు చెల్లించి రూ.2,86,85,661 బ్యాంకు నుంచి స్వాహా చేశాడు. సంతోష్ 2016 అక్టోబర్ నుంచి 2017 అక్టోబర్ వరకు విడుతల వారీగా ఈ డబ్బును కాజేసినట్లు విచారణలో తేలింది.

ప్రత్యేక బృందంతో విచారణ..

బ్యాంకు కుంభకోణాన్ని బయటపెట్టేందుకు ఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టితో విచారణకు బృందం ఏర్పాటు చేశాడు. కాగా బృందంలో డీఎస్పీ శ్రీనివాస్, టూటౌన్ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్, హాలియా సీఐ ధనుంజయ, ఎస్‌ఐలు శేఖర్, వెంకట్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మట్టయ్య, పీసీలు మట్టయ్య, నాగరాజు ఉన్నారు. కాగా నిందితుల్లోని జానకి నుంచి రూ.పది లక్షల విలువైన ప్లాటు, రేవతి నుంచి రూ.పది లక్షల విలువైన ప్లాటు, యాదగిరిగుట్ట ఎస్‌బీఐ బ్రాంచి నుంచి రూ.ఐదు లక్షలు ఫ్రీజ్ చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు.

రైస్ పుల్లింగ్ కోసం చెల్లింపులు..

రైస్ పుల్లింగ్‌తో కోట్ల రూపాయలు గడించవచ్చునని పథకం వేశాడు. రైస్ పుల్లింగ్ పేరుతో విజయవాడకు చెందిన దుర్గతో పాటు వైజాక్‌లో ఉండే చిరంజీవి, వాసుకు సంతోష్ డబ్బులు చెల్లించాడు. 2016 నవంబర్‌లో ఖమ్మంలో సంతోష్ బావ వరప్రసాద్ ఇంటి వద్ద తన పాత స్నేహితుడైన అనంత రాములు పరిచయం కాగా ఆతని ద్వారా ఖాజామొహినొద్దీన్‌ను పరిచయం చేసుకున్నాడు. నోట్లరద్దు సమయంలో పాత నోట్లు చెలామణీ చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చుననే ఉద్దేశంతో ఖాజామొహినొద్దీన్‌కు రూ.11 లక్షలు, గోపికృష్ణకు రూ.10లక్షలు ఇచ్చాడు. పాత నోట్ల మార్పిడీ విషయంలో ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని గోపికృష్ణను అడగ్గా విజయవాడకు చెందిన దుర్గ ద్వారా చెన్నైకి చెందిన కంపెనీలో పెట్టుబడి పెట్టామని చెప్పాడు. అలా దుర్గను కలిసిన సంతోష్ తన డబ్బులు ఇవ్వాలని అడిగాడు. కానీ దుర్గ తనవద్ద ఇతర వ్యాపారాలు ఉన్నాయని.. రైస్ పుల్లింగ్‌లో పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వస్తాయని చెప్పింది. రైస్ పుల్లింగ్ ద్వారా వంద కోట్ల రూపాయలు వస్తాయని నమ్మించింది. దీంతో సంతోష్ ఆమెకు రూ.51.30 లక్షలు, దుర్గ పరిచయం చేసిన చిరంజీవికి రూ.71.65 లక్షలు, వాసుకు రూ.57 లక్షలు ఇచ్చాడు.

కట్నం వేధింపులు తాళలేక

పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

- వేధించిన వారిని శిక్షించాలని కలెక్టర్‌కు లేఖ
- మీరంతా చల్లగా ఉండండి అంటూ భర్తకు ఫోన్
- ఇద్దరు పిల్లల పరిస్థితి విషమం

నల్లగొండ క్రైం : కట్నం వేధింపులు తాళలేక ఓ మహిళ.. తన పిల్లలతో కలిసి ఆత్మహత్యకు యత్నించింది. తనను వేధిస్తున్నవారిని శిక్షించాలని కోరుతూ కలెక్టర్‌కు లేఖరాసింది. ఈ సంఘటన నల్లగొండ మండలంలోని బుద్దారంలో బుధవారం కలకలం సృష్టించింది. వివరాల ప్రకారం.. చండూరు మండలంలోని లక్కినేనిగూడెం గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి కుమార్తె కావ్యను బుద్దారం గ్రామానికి చెందిన తోకల యాదగిరిరెడ్డి కుమారుడికిచ్చి 2014లో వివాహం చేశారు. వీరికి కుమార్తె, కుమారుడు జన్మించారు. వివాహం సమయంలో రూ.8లక్షల కట్నం ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. రూ.5లక్షల 20వేలు ఇచ్చారు. మరో 2లక్షల 80వేలు ఇవ్వాల్సి ఉంది. కట్నం విషయంలో అనేకమార్లు భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగింది. దీనిపై చండూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మొత్తం రూ.4లక్షల కట్నంగా ఇవ్వాలని పెద్ద మనుషులు తీర్మాణించారు. అందుకు కావ్య తండ్రి శేఖర్‌రెడ్డి ఒప్పుకుని డబ్బు ఇస్తుండగా.. వెంకట్‌రెడ్డి రూ.5లక్షలు కావాలని డిమాండ్ చేశాడు. ఈ విషయంలో బుధవారం భార్యాభర్తల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో మనస్తాపం చెందిన కావ్య ఆత్మహత్యకు పాల్పడాలని నిర్ణయించుకుంది. ముందుగా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు లేఖ రాసింది. కట్నం కోసం వేధిస్తున్న భర్త వెంకట్‌రెడ్డి, అత్తమామ ఎల్లమ్మ, యాదగిరిరెడ్డి, మరిది, ఆడపడచులను శిక్షించాలని కోరింది. ఇంట్లో ఎవరూ లేనిసమయంలో తన ఇద్దరు చిన్నారులకు పురుగుల మందు తాపించి.. తానూ తాగింది. తనంతరం మామిళ్లగూడెం సబ్‌స్టేషన్‌లో పని చేసున్న తన భర్త వెంకట్‌రెడ్డికి ఫోన్ చేసి.. పిల్లలతో 'సహ పురుగుల మందు తాగాం మీ కుటుంబ సభ్యులంతా చల్లగా ఉండండి' అని చెప్పి ఫోన్ కట్ చేసింది. వెంటనే వెంకట్‌రెడ్డి తన తండ్రికి ఫోన్ చేసి విషయం తెలపగా.. ఆయన అక్కడకు వెళ్లేలోగా వారు అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. వారిని వెంటనే నల్లగొండ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి చిన్నారులిద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్‌ఐ రాములు తెలిపారు.

కలెక్టర్‌కు రాసిన లేఖలోని సారాంశం..

'గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి విన్నపం కుటుంబ సభ్యులంతా అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. నాతో పాటు పిల్లలకు కూడా అన్నం సరిగా పెట్టడం లేదు. బట్టలు కొనివ్వడం లేదు. కట్నం తేలేని దిక్కుమాలినదానా అంటూ సూటిపోటి మాటలతో హింసిస్తున్నారు. ఆడపడచులు మాట్లాడడం లేదు. నన్ను ఇంత హింసించిన వారందరినీ శిక్షించాలి. తల్లిదండ్రులు నన్ను క్షమించాలి' అని లేఖలో పేర్కొంది. ఈ లేఖను పోలీసులు వెంకట్‌రెడ్డి ఇంట్లో స్వాధీనం చేసుకున్నారు.

విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ దుర్మరణం

మఠంపల్లి (హుజూర్‌నగర్) :


విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని మట్టపల్లి సమీపంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమ వద్ద బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మట్టపల్లికి చెందిన మురుగుపూడి సాగర్ (28) టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. టిప్పర్ లిఫ్ట్ మరమ్మతులకు గురికాగా వాహనాన్ని పరిశ్రమ గేటు ముందు నిలిపి లిఫ్ట్‌ను పైకి లేపి పరిశీలిస్తుండగా పైకిలేచిన టిప్పర్ తొట్టి సమీపంలోని హై టెన్షన్ విద్యుత్‌లైన్ తాకి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సాగర్‌కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుతో మహిళ మృతి

తిరుమలగిరి (తుంగతుర్తి) : పాముకాటుకు గురై మహిళ మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని జలాల్‌పురం గ్రామ ఆవాసం రాఘవపురంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దరావత్ వాలి(46) తమ వ్యవసాయ పొలంలో నాటు వేస్తుండగా పాముకాటుకు గురైంది. వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. వాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

మిర్యాలగూడ రూరల్ : గుర్తు తెలియని రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలోని వాటర్‌ట్యాంక్‌తండా వద్ద రైల్వేపట్టాలపై మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే ఎస్‌ఐ అచ్యుతం తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణం గణేష్ నగర్‌కు చెందిన వెలిజర్ల యాదయ్య, యాదమ్మకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. వారిలో పెద్దవాడు సురేష్(24) బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరికీ ఇంటి నుంచి బయటకు వెళ్లి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తండా సమీపంలో పట్టాలపై మృతదేహం ఉన్నట్లు బుధవారం ఉదయం పలువురు ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు గణేష్‌నగర్‌కు చెందిన సురేష్‌గా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ ప్రాంతంలో పోలీసులకు సూసైడ్ నోటు లభించింది. దానిలో 'మళ్లీ జన్మంటూ ఉంటే మీ కడుపున పుట్టి మీ రుణం తీర్చుకుంటా.. తండ్రి మొండితనమే నాకూ వచ్చింది. అమ్మను, తమ్ముడ్ని, చెల్లిని బాగా చూసుకో' అని రాసి ఉంది. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించి.. పోస్ట్‌మార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అచ్యుతం తెలిపారు.


సురేష్ రాసిన సూసైడ్ నోటు

ఆదుకుంటాడనుకున్న కొడుకు..

సురేష్ తల్లిదండ్రులు హమాలీ పనిచేస్తున్నారు. చేతికందివచ్చిన కొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు బోరును విలపించారు. 'ఆదుకుంటవని అనుకున్న కొడకా' అంటూ రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

మతిస్థిమితం లేని యువకుడు..

చిలుకూరు (కోదాడ) : మానసికస్థితి బాగలేని ఓ యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని దూదియాతండాలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బాణోతు నాగరాజు(23) మద్యానికి బానిసయ్యాడు. మానసిక స్థితి కూడా సరిగాలేదు. దీంతో బుధవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108లో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా.. మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ నర్సయ్య తెలిపారు.

మహిళపై కత్తులతో దాడి..

- రూ.8 వేలు అపహరించి పరారైన దుండగులు

సూర్యాపేట క్రైం : మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఆమె వద్ద నుంచి రూ.8 వేలు అపహరించుకుని పరారయ్యారు. ఈ ఘటన సూర్యాపేటలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటలోని చంద్రన్నకుంటకు చెందిన సంకురుశెట్టి సౌజన్య అదే కాలనీలో ఓ దుకాణం నిర్వహిస్తోంది. రోజుమాదిరిగానే రాత్రి దుకాణం మూసేసి.. తాళం వేసి ఇంటికి వెళ్లింది. రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఇద్దరు దుండగులు ఇంట్లోకి ప్రవేశించి డబ్బులు ఇవ్వాలంటూ ఆమెను బెదిరించారు. ఆమె తన వద్ద డబ్బులు లేవనడంతో కత్తులతో మెడ, చేతులను దాడిచేశారు. ఆమె వద్ద ఉన్న రూ.8 వేలు తీసుకుని పరారయ్యారు. రక్తపుమడుగులో ఉన్న సౌజన్యను స్థానికులు, కుటుంబ సభ్యులు ఏరియాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని క్లూస్‌టీం పరిశీలించి వేలిముద్రలను సేకరించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.8°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0


బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


W టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపీ
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు
–10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు
–25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు
–55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు
–10 ఖాళీ ఉన్నాయి

సేవలు
సహస్ర దీపాలంకరణ
–240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం
–150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం
–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ :
తిరుప్పావడ



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



మల్చింగ్‌తో పంటలకు మేలు

పంటల సాగులో ప్రధానంగా ఎదుర్కొనే నీటి, కలుపు సమస్యలకు మల్చింగ్ పద్ధతితో పరిష్కారం లభిస్తుంది. ఈ రోజుల్లో కూరగాయలు, పండ్ల తోటలకు మల్చింగ్, డ్రిప్ ఇరిగేషన్ తప్పనిసరి. ఈ రెండింటి ద్వారా 50 శాతం అధిక దిగుబడులు సాధించవచ్చని సూచిస్తున్నారు..గుర్రంపోడు ఉద్యానవనశాఖాధికారి కృష్ణ. మల్చింగ్ ఉపయోగాలు, వేసుకునే విధానంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..



బోదెలపై మల్చింగ్ కవర్‌ను సిద్ధం చేస్తున్న కూలీలు

గుర్రంపోడు(నాగార్జునసాగర్):

మొక్కల చుట్టూ నేలను ఏదైనా పదార్థంతో కప్పి పెట్టడాన్ని మల్చింగ్ అంటారు. ఈ పద్ధతిని రెండు రకాలుగా ఉపయోగించుకోవచ్చు.

మొదటి పద్ధతి: ఎండుగడ్డి, ఎండిన ఆకులు, వరి, రంపం పొట్టు మొక్క చుట్టూ రెండు నుంచి ఐదు అంగుళాల మందంలో వేయాలి. ఈ పొట్టు పంటకాలంలో మల్చింగ్, ఆ తర్వాత సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది.

రెండో పద్ధతి : ప్లాస్టిక్ షీట్లను ఉపయోగించి మొక్క చుట్టూ నేలను కప్పి ఉంచుతారు. వేసవిలో నీరు ఎండ వేడిమికి ఆవిరికాకుండా తేమ నిలుపుకోవడం, కలుపు మొక్కలు నివారించబడి పంట ఏపుగా పెరుగుతుంది.

మల్చింగ్ షీట్ల ఎంపిక ఇలా..

మల్చింగ్ షీట్లు చాలా రంగుల్లో, వివిధ రకాల మందంతో మార్కెట్‌లో లభిస్తాయి. సీజన్, వేసే పంటను బట్టి మల్చింగ్ షీట్లను ఎంపిక చేసుకోవాలి. ఎంత విస్తీర్ణంలో మల్చింగ్ చేసుకోవాలో అందుకు తగ్గట్టుగా సాళ్ల పొడువును బట్టి లెక్క వేయాలి. వర్షాకాలంలో రంధ్రాలున్నవి, తోటలకైతే ఎక్కువ మందంగలవి, వేసవి పంటలకు తెల్లని పురుగుల నివారణకు వెండి రంగు, కలుపు నివారణకు నలుపు రంగు మల్చింగ్ షీట్లను ఉపయోగించాలి. షీట్లను పశువులు తొక్కకుండా చూసుకోవాలి.



పండ్ల తోటలకు ఇలా..

మొక్క పాదుకు సరిపడా షీట్‌ను కత్తిరించి మధ్యలో గుండ్రంగా మొక్క కాండానికి సరిపడా రంధ్రం చేసి బయటకు చీలిక చేయాలి. చీలిక గుండా కాండం మధ్యలోకి వచ్చేలా తొడిగి మట్టితో షీట్ అంచులు కప్పాలి. తర్వాత మూడు నాలుగు అర్ధచంద్రాకారంలో రంధ్రాలు చేస్తే భూమిలోకి నీరు ఇంకుతుంది.

అధికారి సలహా



కృష్ణ, మండల ఉద్యానవశాఖాధికారి

కూరగాయల పంటల్లో ..

కూరగాయల పంటల్లో మల్చింగ్ షీట్‌ను పంట విత్తేముందు వేసుకుంటే మంచిది. మొక్కల మధ్య, వరుసల మధ్య గల దూరాన్ని బట్టి ముందే షీట్‌కు రంధ్రాలు చేయాలి. రంధ్రాలు చేసిన షీట్‌ను నాగలి సాలు మీద పరిచి, రెండువైపులా కొనళ్లపై మట్టిని ఎగదోస్తే కవర్లు కొట్టుకుని పోకుండా ఉంటాయి. రంధ్రాల్లో 2 నుంచి 3 విత్తనాలు వేసి మట్టిని కప్పాలి. అదేవిధంగా మొలిచిన పంట మీద అయితే మొక్క చుట్టూ అనుకూలంగా షీట్‌ను తగిన సైజులో కత్తిరించి, ప్రతి మొక్క మొదట్లో వచ్చేలా తొడగాలి.

ఉపయోగాలు

- నీటి వినియోగాన్ని 75 శాతం తగ్గించుకోవచ్చు.
- కలుపును సమర్థవంతంగా నివారించవచ్చు.
- తేమ ఎక్కువ కాలం నిలుపుకుంటుంది.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.167	రూ.196

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



న్యూస్ బాక్స్

మృతురాలి కుటుంబానికి నేతల పరామర్శ



నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన పాముల ఎలమ్మ(49) వృత్తిరీత్యా మునగాల మండలం నర్సింహులగూడెంలో సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో హెడ్ కుక్‌గా పనిచేస్తూ మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం అర్ధరాత్రి మృతిచెందింది. మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వసతిగృహం సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.నర్సయ్య, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, లింగయ్యాయాదవ్, ఉప్పల ఆనంద్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, నెమ్మాది భిక్షం, వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్‌గౌడ్, చందుపట్ల పద్మయ్య, ఎం.సైదులు, హస్సేన్ తదితరులు ఉన్నారు.

హాస్టల్ వార్డెన్‌పై చర్య తీసుకోవాలి



జేసీకి ఫిర్యాదు చేస్తున్న విద్యార్థినులు

దురాజ్‌పల్లి : విధులకు సక్రమంగా హాజరుకాని.. మెనూ పాటించని పట్టణంలోని గిరిజన కళాశాల హాస్టల్ వార్డెన్ నవ్యపై చర్య తీసుకోవాలని హాస్టల్ విద్యార్థినులు ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అదికారి సంజీవరావులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ 130 విద్యార్థినులు ఉన్న హాస్టల్‌లో సరైన వసతులు లేవన్నారు. వార్డెన్‌పై చర్య తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో విద్యార్థినులు రాజేశ్వరి, సుజాత, లలితా, విజయలక్ష్మి, సరిత, నందిని, నవీనలతో ఎంఎస్‌ఎఫ్ నాయకులు సతీస్, హరీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

దురాజ్‌పల్లి : దేశ వ్యాప్తంగా మధ్యాహ్న భోజన, అంగన్‌వాడీ, ఆవా, సర్వశిక్షా అభియాన్, ఎన్‌హెచ్‌ఎం, సాక్షరభారత్ వంటి స్కీంలలో పనిచేస్తున్న వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించి మాట్లాడారు. రూ.18 వేల వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో వరలక్ష్మి, నాగమ్మ, శశిరేఖ, రమాదేవి, అన్నపూర్ణ, రాధిక పాల్గొన్నారు.

సంబరాలను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : మండలంలోని భక్తాళాపురం గ్రామంలో ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి, ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు రూపొందించిన పండుగ సంబరాల పోస్టర్‌ను బుధవారం గ్రామంలో ఆవిష్కరించి మాట్లాడారు. కులమతాలకు అతీతంగా జరిగే పండుగ సంక్రాంతి పండుగని ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతం వెంకటేశ్వర్లు, గోపాల్దాసు సైదులు, నెమ్మాది పీరయ్య, ఎన్.బాబు, ముత్తయ్య, ఉపేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి జయంతి

- నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు
- ఘనంగా నివాళులర్పించిన నాయకులు, ఉపాధ్యాయులు



సావిత్రీబాయి చిత్రపటానికి పూల వేస్తున్న చైర్‌పర్సన్ ప్రవళిక



టీ మాస్‌ఫోరం ఆధ్వర్యంలో..

దురాజ్‌పల్లి : మహిళా విప్లవకారిణి.. భారత దేశ తొలి ఉపాధ్యాయురాలుసావిత్రీబాయి పూలే 187వ జయంతిని జిల్లా కేంద్రంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళిఘటించారు. మహిళల చదువుకోసం, సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు ఆమె చేసిన సేవలు, పోరాటాలను కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహం వద్ద సాయిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, మార్కెట కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వసంత సత్యనారాయణ పిళ్లె, జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న, చలమల్ల నర్సిహ, ఆకుల లవకుశ, శశికాంత్, గాయత్రి, ఉప్పల మధు, రాంబాబు, మాణిక్యం పాల్గొన్నారు. ప్రతిభ డిగ్రీ కళాశాలలో టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో టీమాస్‌జిల్లా చైర్మన్ వి.సత్యనారాయణ పిళ్లె, మట్టిపల్లి సైదులు, ఖాలెద్ అమ్మద్, నాగార్జున్‌రెడ్డి, కోట గోపి ఉన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీలో జరిగిన జయంతిలో ఎండీ.ఫిరదాస్, అరుణభారతి, జీవీ.రమణారావు పాల్గొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో ఏరియాస్పత్రిలో పండ్ల పంపిణీలో జిల్లా అధ్యక్షుడు బొల్క వెంకట్, జాన్, అంజి, మల్లేష్, నరేష్, వినీత్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్లులో మనం ఫౌండేషన్, ఆత్మకూర్‌లో కస్తూరిబాగాంధీ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. విద్యార్థులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గంపల కృపాకర్, యూటీఎఫ్ నాయకురాలు ఎంఝాన్సీరాణి, పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, వసంత, బి.వెంకన్న, చిలక రమేష్, లక్ష్మీప్రసన్న ఉన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని ధర్మాపురం ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతుల నరేందర్‌రెడ్డి, గోపగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండలంలోని కుడకుడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు ఎం.కవిత, నిర్మలను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వర్ధెల్లి పద్మలీల తదితరులు పాల్గొన్నారు.



పూలమాల వేస్తున్న బైరు వెంకన్న



మున్నూరు కాపు ఆధ్వర్యంలో..



చివ్వెంల : కుడకుడ స్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సహోపాధ్యాయులు



ఏరియాస్పత్రిలో పండ్లు పంచుతున్న బీఎస్పీ నేతలు

‘పేట’ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రవళిక

సూర్యాపేట : సూర్యాపేట పట్టణాన్ని రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్‌చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 9, 31వ వార్డుల్లో స్వచ్ఛసర్వేక్షణ్–2018పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆమె హాజరై మాట్లాడారు. స్వచ్ఛసర్వేక్షణ్ 2017 అవార్డును జాతీయస్థాయిలో తెచ్చిన విధంగానే.. 2018 స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డును తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రతిఒక్కరూ పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగినేని ఉమ, చలమల్ల నర్సింహ, లక్ష్మణ్‌రావు, మున్సిపల్ అధికారులు రమేష్‌నాయక్, సురిగి శంకర్‌గౌడ్, ఎండీ.గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి బెంచీల అందజేత

చివ్వెంల : మండలంలోని రామ్‌కోటితండా చార్లెట్ హోం అనాథాశ్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాలుగు సిమెంట్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గండూరి ప్రవళిక, ఆశ్రమ నిర్వాహకులు జాటోతు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



ధర్నా చేస్తున్న సీఆర్‌పీలు

తాళ్లగడ్డ : మెప్మా విభాగంలో పనిచేస్తున్న సీఆర్‌పీలకు ప్రభుత్వం వేతనాలు వెంటనే చెల్లించాలని సీఆర్‌పీల సంఘం నాయకురాలు పిడమర్తి నాగేశ్వరి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలోని మెప్మా విభాగం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. 34 మంది సీఆర్‌పీల వద్ద నుంచి అక్రమంగా రూ.6,300 వసూలు చేసిన టీఎల్‌ఎఫ్ ఆర్పీపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రమ్యకృష్ణ, విజయ, నాగ, రంజాని, సరిత, రమ, నిర్మల, కరుణ, లత, కవిత తదితరులు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

- జీవిత బీమా ప్రతిఒక్కరూ తీసుకోవాలి
- పోస్టుమాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ అధికారి ఎలీషా



సమావేశంలో మాట్లాడుతున్న ఎం. ఎలీషా

భువనగిరిఅర్బన్: పోస్టల్ సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టుమాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ అధికారి ఎం.ఎలీషా సూచించారు. సంపూర్ణ గ్రామీణ తపాలా జీవిత బీమా గ్రామంగా ఏర్పడిన భువనగిరి మండలం బండసోమారంలో బుధవారం తపాలా శాఖ నల్లగొండ పోస్టల్ డివిజన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ సేవలను తెలుసుకోవాలని సూచించారు. బ్యాంకులు అందించలేని సేవలు పోస్టాఫీసు ద్వారా అందుతున్నాయని చెప్పారు. పోస్టాఫీసు ద్వారా డబ్బులు జమచేసుకోవడం, తీసుకోవడం చాలా సులువు అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవిత బీమాను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలు జీవిత బీమాను తప్పకుండా చేసుకోవాలన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభంను పొందే అవకాశాలు పోస్టాఫీసులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైవీ కృష్ణారావు, ఎం.సంతోష్‌కుమార్, సర్పంచ్ ఎస్.మాధవిఐలయ్య, శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

ఇంత నిర్లక్ష్యమా..?

- మేమొస్తున్నామని డ్రామా చేశారా?
- పది రోజుల్లో మళ్లీ వస్తా.. నర్సరీల్లో మొక్కలన్నీ బతకాలి
- అధికారులపై హరితహారం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ ఆగ్రహం
- గాగిళ్లాపురం, కోరుట్లలో వననర్సరీల పరిశీలన

చందంపేట(దేవరకొండ):

'నర్సరీలపై ఇంత నిర్లక్ష్యమా? మేము వస్తున్నామని ఎక్కడి నుంచో మొక్కలను తీసుకొచ్చి ఇక్కడ ఉంచుతారా? డ్రామా చేస్తున్నారా? బుర్ర పనిచేయడం లేదా? పది రోజుల్లో మళ్లీ వస్తా.. నర్సరీల్లోని మొక్కలన్నీ బతకాలి..' అంటూ తెలంగాణకు హరితహారం కార్యక్రమ ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా చందంపేట మండలం గాగిళ్లాపురం, కోరుట్ల గ్రామాల్లోని అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన నర్సరీలను నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి ఆమె పరిశీలించారు. వన నర్సరీల పెంపకంలో అధికారులు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. తాము వస్తున్నట్లు సమాచారం మేరకు తాత్కాలికంగా కొన్ని మొక్కలు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా, మట్టి నమూనాలు లేకుండా మొక్కలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. మొక్కల సంరక్షణకు పంపిణీ చేసిన నెట్‌లను కూడా ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. మండలంలో ఉన్న నర్సరీల్లో గ్రీనరీ కనిపించాలని, లేని పక్షంలో ఉపేక్షించేది లేదని సంబంధిత అధికారులను హెచ్చరించారు.



మొక్కలను పరిశీలిస్తున్న ప్రియాంక వర్గీస్

ప్రతి మొక్క బతకాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 24 శాతం ఉన్న అడవుల శాతాన్ని 30 శాతం పెంచేందుకు ప్రభుత్వం లక్ష్యంతో ఉందన్నారు. ఐదేళ్లలో 230 కోట్ల మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అటవీ ప్రాంతాల్లో వంద కోట్లు, సామాజిక అడవుల కింద 120 కోట్లు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో 10 కోట్ల మొక్కలు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

రూ.80 కోట్ల నిధులు ఉన్నాయి : కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 80 కోట్ల నిధులున్నాయని నల్లగొండ కలెక్టర్ ఉప్పల్ తెలిపారు. నర్సరీలో పనిచేస్తున్న సిబ్బందికి 5 నెలలుగా వేతనాలు అందకపోవడంతో నర్సరీలో పనులకు రావడం లేదని కూలీలు కలెక్టర్‌కు తెలిపారు. వేతనాలు రేపటిలోగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో వర్క్‌షాప్ ఏర్పాటు చేసి మొక్కల పెంపకంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ శాంతారాం, ఆర్డీఓ లింగ్యానాయక్, ఎఫ్‌డీ లోవు సుదర్శన్‌రెడ్డి, జి.రవి, ఎఫ్ఆర్వో సర్వేశ్వర్, ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.

అధ్యయనోత్సవాలు పరిసమాప్తి

- చివరి రోజు నరసింహుడి అవతారంలో దర్శనం

యాదగిరికొండ(ఆలేరు) : యాదాద్రిలో ఆరు రోజులుగా కొనసాగిన అధ్యయనోత్సవాలు బుధవారం పరిసమాప్తమయ్యాయి. చివరి రోజు స్వామివారు నిజరూపం లక్ష్మీనరసింహుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, అమ్మవార్లను ఒకవైపు, ఆళ్వార్ల ఉత్సవ సేవను మరోవైపు బాలాలయంలో ఊరేగించారు. ఉదయం నిత్య కైంకర్యాలతో ఆరాధన, పంచామృతాలతో అభిషేకకం, సుమారు 2 గంటల పాటు తిరుమంజన సేవ నిర్వహించారు. అలాగే సుదర్శన హోమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, గట్టు యాదగిరిస్వామి, ఆలయ అధికారులు దోర్బల భాస్కరశర్మ, రఘు, బాలాజి, సింహాచార్యులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నిజరూపం నరసింహుడి అవతారంలో ఊరేగుతున్న స్వామివారు

బాధితులను పరామర్శించిన ఎన్ఆర్ఐలు



పానగంటి తిరుపతమ్మతో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐలు

మర్రిగూడ(మునుగోడు): మునుగోడు మండలంలోని పలు గ్రామాల్లో గల ఫ్లోరైడ్ బాధితులను బుధవారం ఎన్ఆర్ఐలు పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న మంచినీరు, సంక్షేమ పథకాలు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బృంద సభ్యుడు జలగం సుధీర్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ బాధితులు పడుతున్న కష్టాలతో పాటు ప్రభుత్వం వారికి అందిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీసినట్టు తెలిపారు. జిల్లాలోని బాధితుల సంక్షేమానికి రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ నిధితో పాటు వారికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇప్పటికే వినతిపత్రం అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు రమేశ్‌దేవా, ఎం.కిరణ్‌కుమార్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, సదుర్గప్రసాద్ ఉన్నారు.

కాకా మెమోరియల్ టీ20 లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బుధవారం జి.వెంకటస్వామి (కాకా) మెమోరియల్ టీ–20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా లీగ్ మ్యాచ్‌లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి చేకూరి వెంకట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని లాంఛనంగా పోటీలను ప్రారంభించారు.



వికెట్ పడడంతో ఆనందంలో సూర్యాపేట జట్టు క్రీడాకారులు

సూర్యాపేట జిల్లా జట్టుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు విజయం

టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా–సూర్యాపేట జిల్లా జట్ల మధ్య జరిగింది. మొదట టాస్ గెలిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు బ్యాటింగ్‌ను ఎంచుకుంది. ఓపెనింగ్ జంట కెప్టెన్ డేవిడ్ రిచర్డ్స్, వైస్‌కెప్టెన్ సాయికుమార్‌లు ధాటిగా బ్యాటింగ్ చేసి జట్టు మంచి స్కోర్ సాధించడానికి పునాదులు వేశారు. ప్రధానంగా సాయికుమార్ కొట్టిన సిక్సర్లు అలరించాయి. 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. వీటిల్లో సత్యం అర్ధ సెంచరీతో 52, నందురెడ్డి 40, సాయికుమార్ 33, డేవిడ్ రిచర్డ్స్ 28 పరుగులు సాధించారు. సూర్యాపేట జట్టు బౌలర్లు శివేందర్ 28 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసుకోగా, ఉపేందర్‌రెడ్డి 46 పరుగులు ఇచ్చి రెండు వికెట్లను సాధించారు. అనంతరం 195 పరుగుల విజయ లక్ష్యంగా బరిలోకి దిగిన సూర్యాపేట జట్టు 20 ఓవర్లు ఆడినప్పటికీ 9 వికెట్లు కోల్పోయి 94 పరుగులకే కుప్పకూలింది. అత్యధికంగా ఈ జట్టులో బి.అనిల్ 32 పరుగులు సాధించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టుకు చెందిన బౌలర్లు సాయివంశీ 20 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకోగా, నందురెడ్డి 13 పరుగులిచ్చి 3 వికెట్లు కూల్చారు.

నేటి మ్యాచ్‌లు..

గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు–మహబూబాబాద్ జిల్లా జట్టు, ఖమ్మం జిల్లా–సూర్యాపేట జిల్లా జట్టు మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మెరుగైన వైద్యం అందించాలి

• డిప్యూటీ డీఎంహెచ్ఓ కళావతిబాయి

ఆత్మకూర్–ఎస్(సూర్యాపేట) : ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించినప్పుడే ప్రభుత్వ వైద్యులపై నమ్మకంతోపాటు ఆస్పత్రులకు ఆదరణ పెరుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ కళావతిబాయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, నెమ్మికల్లులో హెల్త్ సబ్‌సెంటర్‌ను ఆమె సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగుల వివరాలు, అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆపరేషన్ థియేటర్‌ను, పరికరాలను పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలలో మొక్కల పెంపకంపై సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి స్వాతి పూల బోకెతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ శ్రీనివాస్, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎంఓ లక్ష్మణాచారి, మంగమ్మ, శ్రీనివాస్, సూర్‌వైజర్ రంగమ్మ, జానకమ్మ, అన్నపూర్ణ, నిర్మల తదితరులు ఉన్నారు.



సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

జిల్లావాసులకు రాష్ట్రస్థాయి అవార్డులు



అవార్డులు అందుకున్న కోదాడ పట్టణ వాసులు

కోదాడఅర్బన్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఖమ్మంకు చెందిన ప్రజాసంక్షేమ సమితి ఆధ్వర్యంలో అందించిన రాష్ట్రస్థాయి అవార్డులకు వివిధ విభాగాల్లో పట్టణానికి చెందిన కొల్లు రామతులసి, కొల్లు లక్ష్మీనారాయణ, ఓరుగంటి రమాదేవి, తమలపాకుల సైదులు, చారుగుండ్ల రాజశేఖర్, సీతారామశర్మలు ఎంపికయ్యారు. వీరికి బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఏపూరి వెంకటేశ్వర్లు, దైద వెంకన్నలు ఈ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

చివ్వెంల నుంచి వనజశ్రీనివాస్‌కు..

చివ్వెంల (సూర్యాపేట) : చివ్వెంల మండలంలోని దురాజ్‌పల్లి గ్రామ పరిధిలో గల ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమ నిర్వాహకురాలు వనజ శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. అనాథలకు చేస్తున్న సేవల్లో భాగంగా వనజ శ్రీనివాస్‌ను ఎంపిక చేపినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు వారి సంక్షేమానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకరయ్యతో కలిసి పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, దేవుడు, ఉపేందర్, మన్నెం వెంకటరెడ్డి, మాతంగి ప్రభాకర్‌రావు, తీగెల నరేష్, కోటయ్య, ఎస్‌కె.వలీ, శ్రీనునాయక్, ఎన్.శ్రీనివాసరెడ్డి, పి.శ్రీనివాస్, వెంకటయ్య, షర్మిల, వీరమ్మ, సీత, శ్రీను, సురేష్, వెంకటరమణ, శ్రీనివాసరావు తదితరులున్నారు.

సామాజిక న్యాయం కోసం దశల వారీగా పోరు

కోదాడఅర్బన్ : రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించేందుకు టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపట్టనున్నట్లు ఆ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్‌క్లబ్‌లో జరిగిన టీమాస్ ఫోరం పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతితిగా హాజరై మాట్లాడారు. మూడున్నరేళ్ల పాలనాకాలంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం సామాజిక న్యాయం సాధించడంలో విఫలమైందని విమర్శించారు. టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో త్వరలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీమాస్, ప్రజాసంఘాల నాయకులు పందిరి నాగిరెడ్డి, గంధం బంగారు, నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎం.ముత్యాలు, కుక్కడపు ప్రసాద్, వి.పద్మావతి, లక్ష్మయ్య, బచ్చలకూరి జార్జి, ఉప్పతల శ్రీను, కర్ల సుందర్‌బాబు, సైదానాయక్, సంగిశెట్టి గోపాల్, బాగ్దాద్, ఉపేందర్, దశరథ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముల్కలపల్లి రాములు

చెప్పు, డప్పు కార్మికులకు పింఛన్ ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : చెప్పులు కుట్టే, డప్పు కొట్టే కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.2వేల పింఛన్ అందించాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రవీణ్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సూర్యాపేటలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా చర్మకారులకు పింఛన్ ఇవ్వాలని శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నామని.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. అనంతరం కలెక్టర్ సురేంద్రమోహన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి పిడమర్తి శ్రీనివాస మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత బాబుమాదిగ, సైదులు మాదిగ, శ్రీదేవి, నాగరాజు, విజయభాస్కర్, గణేష్, కుటుంబారావు, రాములు, బాబు పాల్గొన్నారు.

'బంగారు తెలంగాణ'లో భాగస్వాములవుతాం

అర్వపల్లి (తుంగతుర్తి) : బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములవుతామని కతర్ దేశ టీఆర్‌ఎస్ అనుబంధ ఎన్‌ఆర్‌ఐ గల్ఫ్ విభాగం గౌరవ అధ్యక్షుడు శ్రీధర్ అబ్బగాని అన్నారు. బుధవారం కతర్ దేశంలోని దోహ నగరంలో జరిగిన టీఆర్‌ఎస్ అనుబంధ ఎన్‌ఆర్‌ఐ గల్ఫ్ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్‌లోని ప్రవాస భారతీయులు, వ్యాపారులు బంగారు తెలంగాణ రాష్ట్రం నిర్మాణం కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో కతర్ అధ్యక్షుడైన అర్వపల్లి ఉమ్మడి మండల వాసి బందారపు శోభన్‌గౌడ్, సుందరగిరి శంకర్, రాజు, మహేందర్, ప్రమోద్, విష్ణు, రమేష్, అబ్దుల్లా, ముస్తాక్, వేణు, గోపాల్, నర్సయ్య పాల్గొన్నారు.



సమావేశంలో టీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ విభాగం సభ్యులు

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చని ప్రభుత్వం



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

మఠంపల్లి (హుజూర్‌నగర్) : ఏళ్ల తరబడి వెట్టిచాకిరీ నుంచి విముక్తి పొంది ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను టీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి గన్నా చంద్రశేఖర్ విమర్శించారు. బుధవారం మఠంపల్లిలో జరిగిన సీపీఐ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎర్రజెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. రానున్న రోజుల్లో టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సీపీఐ రాష్ట్రస్థాయిలో ప్రచారం నిర్వహించనుందన్నారు. అనంతరం సీపీఐ మండల ప్రధాన కార్యదర్శిగా యాతవాకిళ్లకు చెందిన ఎస్‌కే.కాసులు ఎన్నికయ్యారు. ఈయన 2002వ సంవత్సరం నుంచి వరుసగా 5వ సారిగా ఎన్నిక కావడం గమనార్హం. మండల సహాయ కార్యదర్శులుగా సీనియర్ నాయకులు దాశరధి రామకృష్ణ, అమరారపు పున్నయ్యలతో పాటు మండల కమిటీ సభ్యులుగా బండి వెంకటరెడ్డి, అజ్మీరాసైదా, షేక్‌సలీం, బాలనాగయ్య, బొద్దుల సైదయ్య, గోవిందమ్మ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

7నుంచి యోగా శిక్షణ

సూర్యాపేట : పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీనుంచి పట్టణంలోని చర్చికంపౌండ్‌లో గల పతంజలి యోగా కేంద్రంలో యోగా సర్టిఫికెట్ కోర్సుకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సమితి ప్రెసిడెంట్ తిరునగరి యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 రోజుల శిక్షణలో ప్రాణాయామ, ఆసనాలు, సూక్ష్మ వ్యాయామాలు, ఆక్యుప్రెషన్, గృహవైద్యం, ఆహార నియమాలు గూర్చి తెలియపరచడంతో పాటు సీడీల ద్వారా బీపీ, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యల పరిష్కారంపై విలువైన సూచనలు ఇస్తారనివెల్లడించారు. ఈ కోర్సు ద్వారా నిరుద్యోగులైన యువతీయువకులకు స్వయం ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఆసక్తి కలవారు సెల్ :9912789927 నంబర్‌ను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

త్రిఆర్స్, సీసీఈ విధానం అమలు భేష్

• రాష్ట్ర పరిశీలన బృందం



రికార్డు పరిశీలిస్తున్న రాష్ట్ర బృందం సభ్యుడు రాంబాబు

అర్వపల్లి (తుంగతుర్తి) : త్రిఆర్స్, సీసీఈ విధానం అమలు భేషుగ్గా ఉందని రాష్ట్ర పరిశీలన బృందం సభ్యుడు యర్రంశెట్టి రాంబాబు, జిల్లా నోడల్ అధికారి వై.వెంకటేశ్వర్లు అన్నారు. .. ప్రభుత్వ పాఠశాలల్లో త్రిఆర్స్ కార్యక్రమ ప్రగతి, సీసీఈ అమలు విధానంపై బుధవారం మండలంలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీలన బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వారు పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. త్రిఆర్స్, సీసీఈ విధానం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీఈ అమలు విధానంపై ఉపాధ్యాయుల అభిప్రాయాన్ని సేకరించి రాష్ట్రస్థాయి అధికారులకు నివేదిచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు డి.సైదులు, డి.మహేష్, అనురాధ, సైదులు, నాగరాజు, అనిత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనం సమస్యలు తెలుసుకుంటాం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జనవరి మాసమంతా జనంలోనే తిరిగి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరష్కారానికి దశలవారీగా ఉద్యమిస్తామని టీమాస్ ఫోరం జిల్లా చెర్మన్ వసంత సత్యనారాయణపిల్లే తెలిపారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4నుంచి 10 వరకు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. జనవరి 16నుంచి 19వరకు మండల కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే 22వ తేదీన కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరింరు. ఈ సమావేశంలో టీమాస్ ఫోరం నాయకులు మట్టిపల్లి సైదులు, తల్లమళ్ల హుస్సేన్, ఖలేద్ హమ్మద్, కోట గోపి, మల్లు నాగార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు కోట్యనాయక్

సూర్యాపేట : సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు గిరిజనులకు హామీ ఇచ్చినట్లుగా పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోట్యానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదానాయక్ భూక్యరవి, మంగ్త్య, శంకర్, జ్యోతి నాగేందర్, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు సేవలందించడం, స్వతహాగా నాయకత్వ లక్షణాలు, విలువలు పెంపొందించుకోవడం, ఆరోగ్యం, విద్య.. ఇలా ఒక్కటే మిటీ విద్యార్థిని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు ఎస్పీసీ (స్టూడెంట్ పోలీస్ క్యాడెట్) విధానం కృషి చేస్తోంది. కేరళలో సత్ఫలితాలు సాధించిన ఈ విధానాన్ని నల్లగొండ జిల్లాలో ప్రయో గాత్మకంగా అమలు చేస్తున్నారు. మొదటగా నాలుగు ప్రభుత్వ పాఠ శాలలను ఎంపిక చేసి, ప్రతి హైస్కూల్ నుంచి 44 మంది విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.



నల్లగొండ: హైస్కూల్‌లో పరేడ్ చేస్తున్న విద్యార్థులు

స్టూడెంట్ పోలీస్ !

- విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఎస్పీసీ విధానం
- నల్లగొండ జిల్లాలో నాలుగు ప్రభుత్వ పాఠశాలల ఎంపిక
- ప్రతి హైస్కూల్ నుంచి 44 మంది 8వ తరగతి విద్యార్థినీవిద్యార్థులకు అవకాశం
- కేరళలో సత్ఫలితాలు సాధించిన ఈ విధానం ఇక్కడ ప్రయోగాత్మకంగా అమలు

నల్లగొండ క్రైం:

స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ (ఎస్పీసీ) విధానాన్ని కేరళ రాష్ట్రం అమలు చేసి అద్భుతమైన ఫలితాలను పొందింది. అక్కడ అమలు చేస్తున్న ఎస్పీసీ లక్ష్యం, విద్యార్థులకు చెబుతున్న పాఠ్యాంశాలు, క్రమశిక్షణ, ప్రభుత్వ ఆశయం తదితర అంశాలపైన ఐదుగురు ఐపీఎస్ అధికారుల బృందం ఆరు నెలల క్రితం కేరళ లో పర్యటించింది. ఈ బృందానికి నల్లగొండ జిల్లాలో పనిచేసిన ఎస్పీ ప్రకాశ్‌రెడ్డి నేతృత్వం వహించారు. ఎస్పీసీ వల్ల కేరళ ప్రభుత్వం క్రమశిక్షణ కలిగిన విద్యార్థిని తయారు చేయడం, ఒకరికొకరు గౌరవించుకోవడం, ఉన్నత స్థాయిలో రాణించడం, విలువలు, బాధ్యతలు, సామాజిక సేవ తదితర అంశాల్లో ఫలితాలు వచ్చాయని ప్రకాశ్‌రెడ్డి ప్రభుత్వానికి నివేదించారు.

ఎంపిక చేసేది వీరినే..

ఎంపిక చేసిన పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినీవిద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు కింద పాఠశాల నుంచి 22 మంది బాలురు, 22 మంది బాలికలను ఎంపిక చేస్తారు. వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తారు. జనరల్ నాలెడ్జ్, వందమీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్‌లు ఉంటాయి. వీరికి పోలీస్ యూనిఫామ్‌ను అందించడంతో పాటు సంబంధిత పుస్తకాలు అందిస్తారు. అంతేకాకుండా వీరికి శిక్షణ, పరేడ్ నిర్వహిస్తారు. ఎన్‌సీసీ తరహాలోనే వీరికి పరేడ్ ఉంటుంది. రెండేళ్లపాటు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. రెండు జతల ఖాకీ యూనిఫామ్, స్నాక్స్, షూ, పాఠశాలలో ఇద్దరు పీఈటీలకు నెలకు రూ.1,000 గౌరవ వేతనం ఇస్తారు. ఎస్ఐ హోదా కలిగిన యూనిఫామ్‌ను అందజేస్తారు. అవుట్ డోర్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం, కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఖర్చు చేస్తుంది.

నల్లగొండ జిల్లాలో ఎంపికైన పాఠశాలలు

- నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల జెడ్పీ ఉన్నత పాఠశాల.
- నల్లగొండలోని డైట్ హైస్కూల్.
- మిర్యాలగూడలోని బకల్‌వాడ హైస్కూల్.
- కొండమల్లేపల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు.
- ఈ హైస్కూళ్ల నుంచి 22 మంది బాలలు, 22 మందికి బాలికలను ఎంపి చేసి శిక్షణ ప్రారంభించారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

లక్ష్యం ఇదీ..

విద్యార్థులు ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి సమాజ సేవకు ఉపయోగపడేలా మార్చడమే ఎస్పీసీ లక్ష్యం. క్రమశిక్షణ, సమాజంలోని సంబంధాలు, సామాజిక సమస్యలు, మానసిక, శారీరక శిక్షణ, నాయకత్వ లక్షణాలు, సంపూర్ణ ఆరోగ్యం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం, ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు క్రమశిక్షణతో చదువుకునే విధానం వంటి తదితర అంశాలపైన శిక్షణ ఇస్తారు. దాడులు, హత్యలు, అత్యాచార సంఘటనలు జరగకుండా ఒకరి పట్ల ఒకరికి గౌరవం, సహాయ సహకారాలపైన శిక్షణ ఇస్తారు. మొత్తం మీద సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు చేస్తారన్న మాట. ఈ విధానం అమల్లో ఉన్న కేరళలో విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాన్ని చేరుకుని కుటుంబాలు పైకిరావడంతో పాటు సమాజానికి సేవలు చేస్తున్నారు. ఎస్పీసీలో ఉన్న విద్యార్థులు సివిల్ సర్వీసెస్‌లో అత్యధికంగా రాణించినట్లు అధ్యయన బృందం గుర్తించింది. ప్రైవేటు రంగంలో స్థిరపడిన వారు సమాజ సేవకు పాటుపడినట్లు తెలిపారు.

విద్యార్థులకు బోధించే అంశాలు

కుటుంబం, బలమైన సమాజం ఏర్పాటుకు దోహదం చేసే అంశాలు, కుటుంబం సమాజానికి మూల బిందువుగా ఉండే అంశాలను బోధిస్తారు. పిల్లల ప్రవర్తన, కుటుంబంలోని తల్లిదండ్రుల పాత్రను తెలియజేస్తారు. చిన్న కుటుంబం వలన జరిగే నష్టాలు, లాభాలను వివరిస్తారు. భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను తెలియజేస్తారు. సమానత్వపు హక్కు, స్వాతంత్ర్యపు హక్కు, దోపిడీని నివారించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, సాంస్కృతిక, విద్యావిషయక హక్కులు, రాజ్యాంగ పరిహారపు హక్కు, ఆస్థి హక్కు, అంశాలపైన సంపూర్ణంగా వివరిస్తారు. మార్పులు, చేర్పులు చేసేందుకు పార్లమెంట్ ఆమోదం, దాని పాత్రను తెలియజేస్తారు. ప్రాథమిక విధుల కింద సాధారణ విధులు, నైతిక విధులు, చట్టబద్ధమైన విధులను, లక్షణాలు, నిబంధనలు, మంచిపౌరుడిగా లక్షణాలు, భిన్నత్వంలో ఏకత్వం, భౌగోళిక వైవిధ్యం, గ్రామీణ జీవన విధానం, కుల వ్యవస్థ, మత వ్యవస్థ, వివిధ భాషల సమ్మేళనం, వివిధ రకాల పండుగలు, సంస్కృతీసంప్రదాయాలు.. వాటి ఆవశ్యకత తెలియజేస్తారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు, ఏపీజే అబ్దుల్ కలాం, మదర్ థెరిస్సా, అంబేద్కర్, మిల్ఖాసింగ్, అజీంప్రేమ్‌జీ, జ్యోతిరావుపూలే, వివేకానందుడు తదితర మహనీయుల జీవితచరిత్ర, ఉన్నతస్థాయిగా రాణించిన విధానాన్ని విద్యార్థులకు బోధించి ఆదిశగా దృష్టిని మళ్లిస్తారు.

ఇంటర్ వరకు శిక్షణ ఉండాలి



ప్రతి విద్యార్థికి ఇంటర్ వరకు ఇలాంటి శిక్షణ ఉండాలి. ఇలాంటి క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి చేరుకుంటారు. ఎస్పీసీ విధానానికి నేను ఎంపిక కావడంతో ఎన్నో తెలియని అంశాలను శిక్షణలో నేర్చుకున్నా. మానసిక ఒత్తిడిని, ఆరోగ్యం, ఉన్నత చదువులకు ప్రణాళికను తెలుసుకోగలుగుతున్నా.

- గీత, 8వ విద్యార్థిని, నల్లగొండ

శిక్షణ బాగుంది..



పాఠశాల స్థాయిలోనే సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తయారు చేసేందుకు ఇస్తున్న శిక్షణ చాలా బాగుంది. కుటుంబాన్ని, సమాజాన్ని గౌరవించడంతో పాటు దేశానికి సేవ చేసే పౌరులుగా తయారు చేయడం బాగుంది. ప్రతి విద్యార్థి బాధ్యతగల పౌరుడిగా తయారవుతారు.

- మహేశ్, 8వ తరగతి, నల్లగొండ

మహనీయుల బోధనలతో మార్పు



ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఎస్పీసీ వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. మహనీయుల బోధనతో విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకుంటాడు. ఇతరులను గౌరవించడం, సాయం చేయడం శిక్షణలో ఉంటాడు.

- నర్సింహారెడ్డి, ఎస్పీసీ ఉపాధ్యాయుడు

విద్యార్థి భవిష్యత్‌కు బాటలు వేస్తాం



ఎస్పీసీలో చేరిన ప్రతి విద్యార్థి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాం. దేశ భక్తి, సమాజంపై గౌరవం, విద్యార్థి భవిష్యత్తు, క్రమశిక్షణ, దేశ సేవకులుగా మార్చేందుకు శిక్షణ ఇస్తున్నాం.ఈ విధానాన్ని ప్రస్తుతం జిల్లాలో నాలుగు హైస్కూళ్లల్లో మాత్రమే ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నాం. మహనీయుల బోధనలతో విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేస్తాం.

- డీవీ.శ్రీనివాసరావు, ఎస్పీ, నల్లగొండ

ఆధ్యాత్మికం

తొలి గురువు!

నేటి నుంచి లతీఫుల్లాషా ఉర్సు ప్రారంభం

- ముస్లింలకు ఖురాన్ బోధించిన సయ్యద్‌షా లతీఫుల్లాఖాద్రీ
- పదేళ్లపాటు నీలగిరి గుట్టపైనే జీవించి అక్కడే సమాధి



ఉర్సు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న దుకాణ సముదాయాలు, (ఇన్‌సెట్‌లో) ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

ల్లగొండ కల్చరల్:

ఆయన పేదలను అక్కున చేర్చుకు న్నాడు. వారికి ఖురాన్‌లోని విషయాలను ోధించి తొలి గురువుగా కొలువబడ్డాడు. ఆయన చెప్పిన ఏ మాటయినా ఇట్టె జరిగిపో ుందని భావించిన ముస్లింలంతా మహిమా న్వితుడని కొలవడం ప్రారంభించారు. ఆయనే సయ్యద్ లతీఫుల్లాషా ఖాద్రీ.

ప్రేమానురాగాలు పంచుతూ..

ాద్రీ ఎక్కడో పుట్టి బాగ్దాద్ నుంచి బయ ుదేరి మక్కామదీనాకు వెళ్లి గౌస్‌ఏ అజం స్తగిరి సూఫీ గురువు ఆశీర్వాదాలు ొందాడు. గురువు ఆదేశాల మేరకు మత ప్రచారం నిర్వహించాలని 650 సంవత్సరాల ్రితం భారతదేశం వచ్చి ఢిల్లీలో నిజాముద్దీన్ మతపెద్దలను దర్శించాడు. రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్‌లో ఖాజామోహియిద్దీన్ స్తి ఆదేశాల ప్రకారం దక్కన్ ప్రాంతం ో అడుగుపెట్టాడు. అక్కడ నుంచి ల్లగొండకు ేరుకు న్నాడు. నల్లగొండను కేంద్రంగా చేసుకుని ఇప్పటి లతీఫ్‌సాహెబ్ గుట్టపై స్థిరపడి ఇక్కడ నుంచి మతప్రచారం ప్రారంభించాడు. గురువు ఆదేశాను సారం ప్రజలందరితో కలిసిమెలసి ప్రేమానురాగాలు పంచుతూ మతప్రచారం నిర్వహించాడు. దాదాపు పదేళ్ల పాటు గుట్టపైనే జీవించి అక్కడే సమాధి పొందాడు. అనంతరం పలువురిచేత మహానీయుడుగా, మహిమాన్వితుడుగా కొనియాడబడ్డాడు.

ఉర్సుకు పటిష్ట బందోబస్తు

నల్లగొండ క్రైం: ఉర్సులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఏఎస్పీ పద్మనాభరెడ్డితో కలిసి ఉర్సు పరిసరాలను పరిశీలించారు. చోరీలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించడంతో పాటు డ్రోన్, సీసీ కెమెరాలు, షీంటీలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

ఆయన సమాధిపొందిన అనంతరం ఆయన వారసులుగా చెప్పబడుతున్న ముతవలీలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఉర్సును ఘనంగా నిర్వహిస్తున్నారు. లతీఫుల్లాషాఖాద్రీ సమాధి పొందిన చోటును పవిత్రమైనదిగా భావించి ప్రతి సంవత్సరం ఆయన సమాధికి గంధం, పాహితాలు (నైవేద్యం) సమర్పిస్తారు. ఈ


మతాలకతీతంగా..

ఉర్సు కార్యక్రమంలో హిందు, ముస్లింలు మతాలకతీతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు.

ఉర్సు కార్యక్రమాలు

- **మొదటి రోజు (గురువారం) :** నల్లగొండలోని మదీనా మసీదులో అసర్ సమాజ్ పాథిహా ఖాని, సలామ్ రిసాలత్ మాబ్ అనంతరం గంధం ఊరేగింపు ప్రారంభమవుతుంది. గంధం ఊరేగింపు మసీదు నుంచి బయలుదేరి క్లాక్‌టవర్, వన్‌టౌన్, పాతబస్తీ, లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్దకు చేరుకుంది. ఇక్కడ రాత్రి 9గంటలకు పట్టణ ప్రముఖులు ఈ గంధం ఊరేగింపును స్వాగతించి దర్గాషరీఫ్, ప్రాంగణం మెట్ల వద్ద గంధాన్ని మర్యాదపూర్వకంగా స్వీకరించి ముతవలీలకు అందజేస్తారు. రాత్రి 9.30గంటలకు గుట్టపైన దర్గాషరీఫ్ వద్ద ధర్మక్రియ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.
- **రెండో రోజు (శుక్రవారం) :** మస్జిద్‌అహ్వాల్ తాలూక్‌దారిలో జుమా నమాజ్‌కు ముందు మత పెద్దలచే ధార్మిక ప్రసంగాలు, ఫైజానే ఔలియా సయ్యద్ జాఫర్ ఉర్సు ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. జుమా నమాజ్ అనంతరం ఖురాన్ పఠనం, ఫాతిహా ప్రసాద పంపిణీ నిర్వహిస్తారు. మగ్రిబ్ నమాజ్ అనంతరం గుట్టపైన దీపాలంకరణోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 9గంటల నుంచి గుట్ట మెట్ల వద్ద జల్సా అజ్మతె ఔలియా కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ యోహియుద్దీన్ ఖాద్రీ ధార్మిక ప్రసంగం వుంటుంది.
- **మూడో రోజు (శనివారం) :** రాత్రి 9.30గంటలకు హైదరాబాదుకు చెందిన సూఫీ అలి జావెద్ హీన రంగేలి ఆధ్వర్యంలో ఖవ్వాలి కార్యక్రమం మెట్ల వద్ద నిర్వహిస్తారు.

తెలంగాణలో పేరొందిన ఉర్సు



సయ్యద్‌షా లతీఫుల్లాఖాద్రీ ఉర్సు తెలంగాణ ప్రాంతంలోనే పేరొందింది. ఎంతో మహిమాన్వితుడిగా పూజలందుకునే ఖాద్రీ మహానుభావుడు. వందల సంవత్సరాల క్రితమే నల్లగొండలో స్థిరపడి ఇక్కడి ప్రాంతం వారికి సేవలందించాడు. ఆయన మరణించిన అనంతరం ఆయన సమాధి వద్ద ప్రతి సంవత్సరం ఆయన్ని గుర్తు చేసుకుంటూ ప్రార్థనలు చేయడం ముతవలీలుగా మా బాధ్యతగా భావిస్తున్నాం. ఈ ఉత్సవాలకు జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

- బషారత్‌ఖాద్రీ, ముతవలీ

ప్రైవేట్‌కు దీటుగా..

- సత్ఫలితాలు సాధిస్తోన్న చామలేడు ప్రాథమిక పాఠశాల
- ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి కృత్యాధార పద్ధతిలో బోధన
- గుర్రంపోడు మండలంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఒకటిగా గుర్తింపు



ద్యార్థులకు కృత్యాధార పద్ధతిలో పాఠాలు బోధిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి

స్ఫూర్తి

ంపోడు(నాగార్జునసాగర్):

ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఎన్ని న్నా ప్రలోబాలకు గురిచేసినా విద్యార్థులు ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారు. కొన్నేళ్లపాటు ఇంగ్లిష్ మీడియం తో ప్రైవేట్ యాజమాన్యాలు గ్రామ బడిలో విద్యార్థులను ప్రలోబాలు పెట్టి తీసుకెళ్లే . కానీ రెండేళ్ల క్రితం గుర్రంపోడు మండ చామలేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాయుడిగా బాధ్యతలు తీసుకున్న లింగంపల్లి కృష్ణమూర్తి ఈ ఏడాది పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాడు. దీంతో పిల్లలందరూ ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా ఉన్న ఊరిలోనే బడికి వస్తున్నారు. ప్రస్తుతం 80 మంది విద్యార్థులు విద్యనభ్యస్తున్నారు. అంతేకాకుండా మండలంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న కొద్ది పాఠశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

మండలకేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్న ఈ పాఠశాల ప్రైవేట్ పాఠశాలల పోటీకి నిలిచి 80 మంది విద్యార్థులతో కళకలాడుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాఠశాలను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషిచేశారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సక్రమంగా విని యోగించుకుని పాఠశాలలో మౌలిక వసతులను కల్పించారు. మరుగుదొడ్ల నిర్మాణం, మంచి నీటి సౌకర్యం మెరుగుపర్చాడు. గత ఏడాది నుంచి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి గ్రామంలో బడిఈడు పిల్లలను బడిలో చేర్చేలా చేసిన కృషి ఫలితంగా గ్రామస్తులకు పాఠశాలపై విశ్వాసం పెరిగి ఎక్కువ మంది తమ గ్రామ పాఠశాలలోనే చదివిస్తున్నారు.



చామలేడు ప్రాథమిక పాఠశాల

సమస్యలను అధిగమించి..

ఐదు తరగతులకుగాను ముగ్గురే ఉపాధ్యాయులుగా ఉన్నారు. దీంతో మండల విద్యాధికారి నోముల యాదగిరి వేరే పాఠశాల నుంచి మరో ఉపాధ్యాయురాలిని ఇక్కడికి డిప్యుటేషన్‌పై పంపించారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాలన్నీ ఈ పాఠశాలలో నూరుశాతం అమలు అవుతున్నాయి. కృత్యాధార బోధనతో విద్యార్థులకు బోధన జరుగుతుంది. గోడలపై పాఠ్యాంశాలకు సంబంధించిన బొమ్మలతోను, చార్టులతోనూ పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఉపాధ్యాయుని కృషికి గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా ఆయనకు దక్కింది.

అందరి సహకారంతోనే ..



పాఠశాలను అభివృద్ధి చేయడంలో గ్రామస్తులు, తోటి టీచర్ల సహకారం ఎంతో ఉంది. చామలేడు ప్రాథమిక పాఠశాలలో ఆంగ్లమాధ్యమం గత ఏడాది నుంచి ప్రవేశపెట్టాం. తల్లిదండ్రులు తమ పిల్లలను తమ గ్రామ పాఠశాలల్లోనే చదివించుకోవాలని ఇంటింకి తిరిగి ప్రచారం నిర్వహించాం. దీంతో సత్ఫలితాలు వచ్చాయి.

- లింగంపల్లి కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు

60 ఏళ్ల సమైక్య పాలనలో..
వ్యవసాయ రంగం నాశనం

- రైతు బిడ్డగా ఆలోచిస్తున్న సీఎం కేసీఆర్
- 24 గంటల కరెంటు వైపు చూస్తున్న ప్రపంచం
- రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : 60ఏళ్ల సమైక్య పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరం వస్తుందంటే ప్రజలు సంతోషంగా ఉంటారు.. అదే రీతిలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం కూడా ఎప్పటికీ సంతోషంగా.. ఉండాలనే 23 లక్షల మంది రైతులకు నూతన సంవత్సరం కానుకగా సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్‌ను అందజేశారని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను నిర్మిస్తుంటే అడ్డుకుంటూ.. నిస్సిగ్గుగా దొంగకేసులు పెట్టడం సరికాదని హితవుపలికారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను రైతాంగం గమనిస్తోందని చెప్పారు. కేసీఆర్‌ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరు అభినందిస్తే వారిపై దాడులు చేయడంలో అర్థం లేదన్నారు. దేశంలోనే గొప్పదైన రాజస్థాన్ పత్రికలో రాష్ట్రంలో అమలు చేస్తున్న 24 గంటల విద్యుత్‌పై సంపాదకీయం రాశారని గుర్తుచేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గృహ, పరిశ్రమలతో పాటు మూడున్నరేళ్లలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తోందన్నారు. రాష్ట్రంలో పథకాల అమలు తీరుతెన్నులను ప్రపంచం మొత్తం హర్షిస్తోందని అన్నారు. అలాంటి రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీతో పాటు దాని తోక ైన జేఏసీలో కొంతమంది కనీస ధర్మాన్ని పాటించకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెసోళ్లను చూసి టెర్రరిస్టులు కూడా సిగ్గుపడుతున్నారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఒక్క సీటు కూడా రాదని.. ప్రజలు కాంగ్రెస్‌కు శాశ్వత సమాధి నిర్మించబోతున్నారని జోస్యం చెప్పారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ వైవి, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, నాయకులు కట్కూరి గన్నారెడ్డి, లింగయ్యయాదవ్, గండూరి ప్రకాష్, ఉప్పల ఆనంద్, ఆకుల లవకుశ, మోదుగు నాగిరెడ్డి, బాషా, నర్సింహారావు పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లో గులాబీ జెండానే..

2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు స్థానాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తానని చెబుతున్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి సొంత నియోజకవర్గం హుజూర్‌నగర్‌లోనే గెలవలేదన్నారు. అయినా ఉట్టి కొట్టలేనోడు.. స్వర్గానికి నిచ్చెనలు వేస్తానని అనడంలో అర్థం లేదన్నారు. అలాంటి ఉత్తరకుమారుడు రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎలా అధికారంలోకి తెస్తారని విమర్శించారు. ఏ మొఖం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెసోళ్లను విశ్వసించే స్థితిలో లేరని.. ప్రజలకు సారథి సీఎం కేసీఆరేనని తేల్చిచెప్పారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉండి.. ఏ ఒక్క రోజైనా నల్లగొండలో విలేకరుల సమావేశం పెట్టి మాట్లాడారా?అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం : ఆర్డీఆర్


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆర్డీఆర్

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేస్తున్నారని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం తుంగతుర్తిలో ఎల్‌డీఎంఆర్‌సీ (లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ ఇన్ రిజర్వ్‌డ్ కాన్‌స్టెన్సీస్) సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి 10బూత్‌లకు ఒక కోఆర్డినేటర్‌ను తీసుకొని నియోజకవర్గ స్థాయి సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ద్వారా పార్టీ దిశ, నిర్దేశం చేస్తుందన్నారు. సదస్సుకు ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కొప్పుల రాజు, ఎల్‌డీఎంఆర్‌సీ రాష్ట్ర కన్వీనర్ ప్రసాద్, పీసీసీ ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రావు, డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, ఆర్డీఆర్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. సమావేశంలో ఎల్‌డీఎంఆర్‌సీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చకిలం రాజేశ్వర్‌రావు, నాయకులు చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, వడ్డెపల్లి రవి, మడ్డి కృష్ణమూర్తి, రేటినేని శ్రీను, అంజయ్య, కటకం వెంకటేశ్వర్లు, అజయ్, కొండ రాజు, రాంబాబు, స్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరిన వారితో సీఎల్పీ నేత జానారెడ్డి

హాలియా (నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని టీడీపీ నాయకులు ఆవుల నరేందర్, గుర్రం అమర్‌నాథ్‌రెడ్డితో పాటు పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి హైదరాబాద్‌లో బుధవారం సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కష్టపడేవారికి తగిన గుర్తింపు ఇవ్వడంలో టీడీపీ నాయకత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో కుందూరు రఘువీర్‌రెడ్డి, భగవాన్‌నాయక్, వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, తిలక్‌నాయక్, చందు, సాయి, రావుల మధు, బ్రహ్మచారి పలువురు నాయకులు ఉన్నారు.

6, 7తేదీల్లో శిక్షణ తరగతులు


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగార్జునసాగర్ : సాగర్ విజయవిహార్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఈ నెల 6, 7 తేదీల్లో రాజకీయ చైతన్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు టీఎస్‌ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి పాపయ్య, ఉపాధ్యక్షుడు లింగాల పెద్దయ్య తెలిపారు. శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్‌పోస్టర్లను బుధవారం స్థానికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు కంచ ఐలయ్య, గద్దర్, ఆర్‌ఎస్. ప్రవీణ్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్, కృపాకర్‌మాదిగ, చిరంజీవులు, జూపాక సుభద్ర తదితరులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆదాసు విక్రం, మంద కిశోర్, శ్యాం, క్రాంతికుమార్, తాల్లచింతల ప్రభు పాల్గొన్నారు.

ఎంబీసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కోదాడఅర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎంబీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటైన మూడున్నర సంవత్సరాల్లో బీసీ కులాల అభివృద్ధికి రూ.25,561 కోట్లు కేటాయించారని తెలిపారు. ఎంబీసీ కులాల ఫెడరేషన్లు ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత, ఎంబీసీ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు తాడేపల్లి గోవిందరావు, మొత్కూరి వీరభద్రాచారి, తిరుమలగిరి రాధాకృష్ణ, చింతల లింగయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యుత్‌పై ప్రతిపక్షాల వాదన అర్థరహితం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట (నకిరేకల్) : వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న వాదనలు అర్థరహితమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం స్థానిక జేపీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వ్యవసాయ పంపుసెట్లు దెబ్బతింటాయనే వాదనలు పసలేనివని అన్నారు. మిషన్ కాకతీయతోపాటు, కాల్వల ఆధునీకరణవల్ల భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే నీటి కొరత అనేదే.. ఉండదని వివరించారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్ అందిస్తున్న ఏకై కరాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంట్ సమస్యతో తెలంగాణ అంధకారమయం అవుతుందని అసత్యాలు ప్రచారం చేసిన కాంగ్రెస్, టీడీపీ, సీపీఎంలు ఇప్పటికైనా కండ్లు తెరవాలన్నారు. తెలంగాణ ఏర్పడేనాటికి 6573 మెగావాట్లు విద్యుత్ అందుబాటులో ఉండేదని.. తెలంగాణ ప్రభుత్వం వివిధమార్గాల ద్వారా 9500 మెగావాట్ల విద్యుత్‌ను అధనంగా సేకరించిందని తెలిపారు. ఆరు దశాబ్దాల కాంగ్రెస్, టీడీపీల పాలనలో తెలంగాణలో 400కేవీ సబ్‌స్టేషన్లు కేవలం ఆరుమాత్రమే ఉండేవని ప్రస్తుతం వాటిసంఖ్య 12కు చేరిందన్నారు. ఆయనవెంట టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగుల వెంకటరాజిరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ బందెల రాములు, పట్టణ అధ్యక్షుడు రామిని రమేష్, నాయకులు జినుకల ప్రభాకర్, ఆకవరపు మధుబాబు, సాల్వేరు లింగం, జెల్ల వెంకటేశం, గుత్తా నర్సిరెడ్డి, వనం విశల్, ఎండీ.అక్రం, అస్లాంబేగ్, కూనూరు క్రిష్ణగౌడ్, లవనం ఉపేందర్, బొడ్డుపల్లి లింగయ్య, పోశబోయిన మల్లేశం, వనం భిక్షపతి పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

ఆలేరు : ఓ కేసు నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బుధవారం ఆలేరులోని కోర్టుకు హాజరయ్యారు. 2014 శాసనసభ ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘించి మంచినీటి క్యాన్‌లను పంపిణీ చేశారని ఆలేరు పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదైంది. దీంతో ఆ కేసు విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యా రు. కాగా కేసు ఈ నెల 19కి వాయిదా పడింది. దీంతో ఆయన మరోమారు హాజరుకావాల్సి ఉంటుంది.

చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ కల్పించాలి


మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

సంస్థాన్ నారాయణపురం (మునుగోడు) : బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన బీసీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 60 శాతంపైగా బీసీలు ఉంటే 17శాతం మందే.. చట్టసభల్లో ప్రతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్‌లో 542 మంది ఎంపీల్లో 274 మంది బీసీ ఉండాల్సి ఉండగా.. 82 మంది మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలకు ఒక్కరు కూడా బీసీలు లేరని అన్నారు. పార్లమెంట్ బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి బీసీలు రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కులకచర్ల శ్రీనివాస్, పాలకుర్ల శ్రీనివాస్, పునల శ్రీనివాస్, గజ్జల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణులకు అండగా సీఎం కేసీఆర్


డైరీని ఆవిష్కరిస్తున్న అర్చక సంఘం నాయకులు

నల్లగొండ కల్చరల్ : తెలంగాణలోని బ్రాహ్మణులందరికీ సీఎం కేసీఆర్ అండగా ఉండి అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నారని బ్రాహ్మణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ అన్నారు. బుధవారం స్థానిక రామాలయ ఆవరణలో సమాఖ్య ఆధ్వర్యంలో ప్రచురించిన 2018 డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెన్నా మోహన్ శర్మ, సూర్యాపేట, భువనగిరి, సమాఖ్య అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, వీరభద్రశర్మ, శంకరశాస్త్రి, సత్యనారాయణశర్మ, నవీన్‌కుమార్‌శర్మ, పద్మనాభాచారి, శ్రీనివాసశర్మ, మల్లాచారి తదితరులు ఉన్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.


కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్ల పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.





వెండితెర



హలో : నవ్య
ఎంసీఏ : కిశోర్
ఒక్కక్షణం : తేజా మూవీమ్యాక్స్
టెన్ : అలంకార్
ప్రాజెక్టు–2 : తిరుమల(వీఆర్డీఆర్)

టేబుల్ బహూకరణ

సూర్యాపేట క్రైం : జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయానికి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వసంత సత్య నారాయణపిళ్లే బుధవారం తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, సైదులు జ్ఞాపకార్థం రూ22 వేల విలువ చేసే టేబుల్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుడిపూడి వెంకటేశ్వరరావు, లింగయ్య, మల్లయ్య, భిక్షమయ్య, వేణుగోపాల్‌రావు, శశిధర్, అయోధ్య, రాంరెడ్డి, హస్సేన్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం పోరాడాలి

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెల హుస్సేన్‌మాదిగ అన్నారు. బుధవారం మండలంలోని దాచారం, నసీంపేట, కోటపహాడ్, ముక్కుడుదేవులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట నిరసన దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ముల్కలపల్లి రవి, నాగయ్య, పుల్లయ్య, జానయ్య, నాగరాజు, లక్ష్మయ్య, లచ్చయ్య ఉన్నారు.

గీత వృత్తిని పరిశ్రమగా చేస్తాం

- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- గట్టికల్లులో గీతకార్మికుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



అనాథబాలలకు కేక్ తినిపిస్తున్న మంత్రి

ఆత్మకూర్(ఎస్) : ఆరోగ్యానికి ఎలాంటి చెడుచేయని మద్య పానం కల్లు మాత్రమేనని, కల్లును పరిశ్రమగా గుర్తించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నెమ్మికల్లులో గీతకార్మికులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామీణ కులవృత్తుల అంతరించిపోయేదశకు వచ్చాయన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ వారికి సంక్షేమానికి పాడుపడుతోందన్నారు. అంతకుముందు నెమ్మికల్లు గ్రామంలోని పీజేఎఫ్ పాఠశాలలో వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన అనాథబాలల సానుభూతిదినం(పుట్టినరోజు) కార్యక్రమంలో పాల్గొని కేక్‌కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాకి కృపాకర్‌రెడ్డి, ఎంపీపీ కసగాని లక్ష్మి, సర్పంచ్ గోపగాని సత్యం, ఎంపీటీసీ గంగరబోయిన రేణుక, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, దండుమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ యాదగిరి, వైస్ ఎంపీపీ కంచర్ల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల ప్రసాద్, కోడి రవికుమార్, పూర్ణశశికాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ బ్రోన్‌టిలూర్ , గిలకత్తుల పూలమ్మ, బెల్లంకొండ మంగమ్మ, కసగాని బ్రహ్మం, మడ్డి విజయ్‌కుమార్, మడ్డి వెంకన్న, కట్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 9నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు భౌతికశాస్త్రం సబ్జెక్టు బోధించడానికి అర్హులైన పీజీటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈనెల 6 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారిని తాత్కాలిక పద్ధతిన నియమిస్తామని ఆమె పేర్కొన్నారు.

ఎన్నికలు వాయిదా..

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో ఈనెల 12న జరగాల్సిన స్వర్ణకారుల సంఘం ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పిన్నెం శ్రీనివాసాచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు నారాయణదాసు రామాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో తేదీని ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

పాతర్లపహాడ్‌లో కొండెంగుల బీభత్సం

- ఎనిమిదిమందికి తీవ్రగాయాలు



గాయపడిన సత్తయ్య

ఆత్మకూర్(ఎస్) : మండలం లోని పాతర్లపహాడ్‌గ్రామంలో కొండెంగులు పలువురిపై దాడి చేసి బీభత్సం సృష్టించాయి. ప్రజలు వీధుల్లోకి వెళ్లగానే వా ళ్లపై దాడిచేసి పలువురిని కరిచి గాయపరిచాయి. గ్రామానికి చెందిన పబ్బతి సత్తయ్యతో పాటు మరో ఏడుగురిని కరవగా వారు తీవ్రగాయాలపాలయ్యాయి. దీంతో వారిని సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు. దీంతో మహిళలు, పిల్లలు బయటకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కొండెంగులను పట్టుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



గ్రామంలో కొండెంగులు

పప్పుధాన్యాల సాగుకు ప్రోత్సాహం



రైతులకు మందులను అందజేస్తున్న ఏఓ , సర్పంచ్

సూర్యాపేటరూరల్ : పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు గాను కందిపంట చేసిన రైతులకు ప్రభుత్వం జాతీయ ఆహారభద్రత మిషన్‌లో భాగంగా ఉచితంగా పురుగుమందులు సరఫరా చేస్తుందని సూర్యాపేట మండల వ్యవసాయాధికారిణి అరుణ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లఖమ్మంపహాడ్ గ్రామంలో కందిపంటను సాగు చేసిన రైతులకు 50 లీటర్ల క్లోరోఫైరీఫాస్ పురుగుమందు డబ్బాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులను వాడాలని సూచించారు. రబీలో సాగు చేసే వరిపంటకు అధిక మోతాదులో నత్రజని వాడవద్దని, ఎక్కువగా నత్రజని అందిస్తే అగ్గితెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పాముల హనుమంతు, ఏఈఓ ప్రణయ్, రైతులు కాశయ్య, రోశయ్య, నాగయ్య, లింగయ్య, శ్రీరాములు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ కాకతీయ'తో సస్యశ్యామలం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పెన్‌పహాడ్ : మిషన్ కాకతీయ పథకంలో ప్రజలంతా భాగస్వామ్యంగా ఉంటేనే గ్రామాలు సస్యశ్యామలమవుతాయని ఎంపీపీ భూక్య పద్మ, జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని లింగాల గ్రామంలో బ్రహ్మదేవరకుంట, ఎర్రకుంట అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూకూరి మలయావతి, ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ సాలయ్య, నల్లపు రామానుజమ్మ, శ్రీను, గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి ప్రభాకర్, ఐబీ ఏఈ లింగయ్య, రాములు, మామిడి శ్రీను, సురబి గాంభీర్, రణపంగ కృష్ణ, కాంట్రాక్టర్లు సముద్రాల రాంబాబు, బిట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌ను గద్దెదించాలి : ఆర్డీఆర్



సూర్యాపేటరూరల్ : టీఆర్ఎస్‌ను గద్దెదించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంకావాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి మండలంలోని కేసారం గ్రామంలో టీడీపీ నుంచి పలువురు కార్యకర్తలు ఆర్డీఆర్, పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నెల్లుట్ల లింగస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, తండు శ్రీనివాస్, గట్టు శ్రీను, సునీల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, వీరమల్లుయాదవ్, వెంకటేశం, సైదులు, ప్రవీణ్, షఫీఉల్లా, వేణుగోపాల్, ప్రభాకర్, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం



పెన్‌పహాడ్ : ప్రమాదవశాత్తు విదుత్‌షార్ట్ సర్క్యూట్ జరిగి పూరి గుడిసె దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని దూపహాడ్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మద్దెల సైదయ్య కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లగా ప్రమాదవశాత్తు పూరి గుడిసె విదుత్‌షార్ట్ సర్క్యూట్ గురై దగ్ధమవుతుండగా గమనించిన స్థానికులు మంటలు ఆర్పేశారు. ఈ సంఘటనలో రూ.లక్ష నగదు పూర్తిగా దగ్ధం కాగా ఇంట్లో సామగ్రి కాలి బూడిదయ్యాయి. సంఘటన స్థలాన్ని ఎంపీపీ భూక్య పద్మ, జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు, సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, ఎంపీటీసీ రమేష్‌లు సందర్శించి పరిశీలించారు. సర్పంచ్ సోమయ్య రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేయగా జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు రూ.5వేలు అందజేయనున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : మౌలిక వసతులు కల్పిస్తూ.. విద్యార్థుల నమోదు శాతం పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి సర్కార్ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎంపీపీ భూక్య పద్మ, జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్, డైరీలను ఎంఈఓ నకిరేకంటి రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగెళ్ల జితేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నాయకులు చవగాని వెంకయ్యగౌడ్, మేకల రాజశేఖర్, నల్లా శ్రీనివాస్, మెంచు వెంకన్నగౌడ్, దయాకర్, సంద్యాల వినోద్, అల్లాడి సత్యనారాయణగౌడ్, అనంతుల నరేందర్‌రెడ్డి, గోపగాని యాదగిరిగౌడ్, చాంద్‌పాష తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

పెన్‌పహాడ్ (సూర్యాపేట) : బాలికపై లైంగికదాడికి పాల్పడిన సంఘటన మండలంలోని అనాజిపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాలిక మధ్యాహ్నం సమయంలో పత్తి చేనుకు వెళ్తున్న క్రమంలో అదేగ్రామానికి లక్కపాక నరేందర్ లైంగికదాడికి యత్నించాడు. బాలికఫిర్యాదు మేరకు అతనిపై నిర్భయ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**

ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.

ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:

ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.

అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***

i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి

ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది

iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు

iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.

కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:

i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.

ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.

iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:


i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.

ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.

iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.

iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్ఛారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్–2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్–2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్–2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్–2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్దాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్–2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్–2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్–2012)*
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్–2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూపూ వాదం – కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటింది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి










ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్

- ‘బంగారు తెలంగాణ’లో భాగమే అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- ఆడపిల్ల వివాహంత భారం కాకూడదనే కల్యాణలక్ష్మి
- విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి




చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మహిళలు, సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) :

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర మొదటి స్థానంలో ఉన్నదని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదిము బారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం టీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే ప్రభుత్వం కాదని మాది ప్రజల సంక్షేమ కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అన్నారు. గర్భిణులకు పోషక ఆహారం అందించడానికి కేసీఆర్ కిట్ పేరుతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులకు రూ. 12 వేలు, పిల్లలకు మూడు నెలలకు సరిపడా సరుకుల అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందు కృషి చేస్తున్నామని తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం 169 లబ్ధిదారులకు రూ.కోటి 36 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సురేంద్రమోహన్, జేసీ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వై. వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టానికే ‘ఈ–పాస్’

పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథం



మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథం

నేరేడుచర్ల (హుజూర్‌నగర్) : ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చడం కోసమే ప్రభుత్వం ఈ–పాస్ యంత్రాలను ప్రవేశపెడుతుందని పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.విశ్వనాథం అన్నారు. బుధవారం ఆయన స్థానిక టౌన్‌హాల్‌లో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల రేషన్ డీలర్లకు ఈ పాస్ యంత్రాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రేషన్ సరుకులు నల్లబజార్‌కు తరలివెళ్లకుండా 2006లో వధ్వా కమిటీ ప్రతిపాదించగా 2007లో సుప్రీంకోర్టు అదేశానుసారం పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సక్రమంగా సరుకులు అందించేందుకు ప్రభుత్వం కంప్యూటరీకరణ చేపట్టిందన్నారు. ఫిబ్రవరి 1నుంచి ఈ–పాస్ యంత్రాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయాలన్నారు. ఇప్పటికే 17 రాష్ట్రాల్లో ఈ పాస్ విధానం అమలైనట్లు తెలిపారు. అకలిచావులు లేని వ్యవస్థ ఏర్పాటే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీంతో బినామీ డీలర్ వ్యవస్థ కూడా నిర్మూలించబడుతుందన్నారు.విద్యుత్, తాగునీరు. ఇంటిపన్ను, ఫోన్‌బిల్లు తదితర లావాదేవీలు ఈ–పాస్ ద్వారా చేపట్టవచ్చునన్నారు. ఈ పాస్ ద్వారా 16వేల రేషన్ దుకాణాలు అనుసంధానం అవుతున్నాయన్నారు. ఈ పాస్ యంత్రాలతో రేషన్ డీలర్లకు భద్రత కూడా ఏర్పడుతుందన్నారు. ఈ సదస్సులో జిల్లా పౌరసరఫరాల అధికారి డి.అనురాధ, డీఎం రాంపతి, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి తహసీల్దార్ కృష్ణనాయక్, పద్మావతి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలను అరికట్టేందుకే ఈ–పాస్ యంత్రాలు

హుజూర్‌నగర్ : ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను అరికట్టేందుకే ప్రభుత్వం ఈ–పాస్ యంత్రాలను ప్రవేశపెట్టినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అనురాధ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో హుజూర్‌నగర్, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలకు చెందిన రేషన్ డీలర్లకు ఈ–పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం ఈ–పాస్ యంత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సరపరా చేస్తున్న సరుకులను నేరుగా లబ్ధిదారులకే అందేవిధంగా వారి వేలిముద్రలను సేకరించి ఈ పాస్ యంత్రం ద్వారా సదరు వేలిముద్రలను పోల్చుకొని సరుకులు అందజేస్తామన్నారు. అంతేగాక ప్రతి లబ్ధిదారుని సెల్‌ఫోన్‌కు రేషన్ తీసుకున్న వెంటనే మెసేజ్ రూపంలో సమాచారం వెళ్లే విధంగా మొబైల్‌నంబర్ అనుసంధానం కూడా చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 1నుంచి జిల్లాలోని 609 రేషన్ దుకాణాల పరిధిలో ఈ పాస్ యంత్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వస్కూళ్లు, హాస్టళ్లకు గోదాంల నుంచి నేరుగా బియ్యం సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ రాంపతి నాయక్, ఆర్‌డీఓ భిక్షానాయక్, తహసీల్దార్లు చంద్రశేఖర్, దేవకర్ణ, ప్రోగ్రామ్ శిక్షకుడు విశ్వనాథ్, డీలర్లు పాల్గొన్నారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం	:590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:540.10అడుగులు
ఇన్‌ఫ్లో	:2,479క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:21,876క్యూసెక్కులు
ఎడమకాల్వకు	:7,089క్యూసెక్కులు
కుడికాల్వకు	:9,072క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:3,358క్యూసెక్కులు
ఏఎమ్మార్పీ కాల్వకు	:2,200క్యూసెక్కులు
జలవిద్యుత్	:నిల్ క్యూసెక్కులు
డైవర్శన్‌టన్నెల్	:10క్యూసెక్కులు
నీటి ఆవిరి	:147క్యూసెక్కులు

మూసీ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	: 645 అడగులు
ప్రస్తుత నీటిమట్టం	:642.03 అడుగులు
ఇన్‌ఫ్లో	: నిల్
ఔట్‌ఫ్లో	: నిల్
కుడి ప్రధాన క్వాలకు	: 305 క్యూసెక్‌లు
ఎడమ ప్రధాన కాల్వకు	:330 క్యూసెక్‌లు
పట్టణ ప్రజల తాగునీటి కోసం	:10క్యూసెక్‌లు

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా విద్యాధికారిణి బి.వెంకటనర్సమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ

చివ్వెంల (సూర్యాపేట) : విద్యార్థినులు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాధికారిణి బి.వెంకటనర్సమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. దేశంలో ఎంతోమంది పేదలకు ఆమె సహాయం చేశారని, మహిళల్లో విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కట్టా యల్లారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ పూలమ్మ, స్వేరోస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు దుర్గయ్య, రాష్ట్ర మహిళానాయకురాలు శోభ, జానకి, ఎలక సైదులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వభూమి స్వాధీనం

- సాక్షి కథనంతో వెలుగులోకి వచ్చిన భూదందా..
- జెర్రిపోతులగూడెంలో 3.20 ఎకరాల భూమిని సర్వే చేసిన రెవెన్యూ అధికారులు
- ఆక్రమణ వాస్తవమేనని నిర్ధారించిన తహసీల్దార్



ఆక్రమణకు గురైన భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఆర్ఐ, సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

చిలుకూరు (కోదాడ) : చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం గ్రామ శివారులో వెలిదండ వెళ్లేదారిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ పోరంబోకు భూమిని తిరిగి బుధవారం రెవెన్యూ అధికారులు స్వాదీనం చేసుకున్నారు. బుధవారం ప్రభుత్వభూమి పరాధీనం అనే శీర్షికన సాక్షి దినపత్రికలో వచ్చిన ప్రత్యేక కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. జెర్రిపోతులగూడెం గ్రామ శివారులో గల సర్వేనంబర్ 1745లో గల ఎ. 3:20 కుంటల (3.20 ఎకరాలు) పోరంబోకు భూమిని తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు తన సిబ్బంది, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వేయర్ కనకారావు భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. దీంతో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లుగా అధికారులు గుర్తించారు. ప్రభుత్వ భూమిలో వరినాటు వేసినట్లుగా తేల్చారు. వెంటనే హద్దులు నిర్ణయించి ఆక్రమించుకొన్న వారిని పిలిచి ఆ భూమిలో తిరిగి ఎలాంటి పనులు చేయవద్దని, ప్రభుత్వ భూమి ఆక్రమణ చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్టు తహసీల్దార్ తెలిపారు. మొత్తం ఎ. 3:20 కుంటల భూమి ఆక్రమణ గురైన మాట వాస్తవమేనని , ఆక్రమణదారుల నుంచి భూమిని స్వాధీనం చేసుకున్నట్లుగా తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మౌసిన్‌బాబ, సర్వేయర్ కనకారావు, వీఆర్వో ముస్తఫా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలతో వంట చేయించిన ప్రిన్సిపాల్

- ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థినుల తల్లిదండ్రులు
- ఎమ్మెల్యే, సంబంధిత అధికారులకు ఫిర్యాదు

అర్వపల్లి (తుంగతుర్తి) : అర్వపల్లిలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం రాత్రి ప్రిన్సిపాల్ అందులోని బాలికలతో వంటలు చేయించిన వైనమిది. వివరాల్లోకి వెళితే.. గురుకుల పాఠశాలలో సక్రమంగా మెనూ పాటించడం లేదనే ఆరోపణలపై ఎంపీపీ దావుల మనీషా వారం రోజుల క్రితం తనిఖీ చేయగా మటన్, చికెన్ సరిగా పెట్టడం లేదని తేలింది. దీంతో ఆమె విషయాన్ని ఎస్సీ గురుకుల విద్యాలయల సంస్థ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు విచారణకు వస్తున్నట్లు తెలిసిన ప్రిన్సిపాల్ గత నెలలో రెండుసార్లు మటన్, 4సార్లు చికెన్ పెట్టినట్లు లెటర్ రాసి సంతకాలు చేయాలని వంట వారిని ఒత్తిడి చేయడంతో వారు సంతకాలు చేయడానికి నిరాకరించారు. ఈ విషయమై వంట సిబ్బంది వండని వంటలకు తాము తప్పుడు సంతకాలు చేయలేమని చెప్పి పాఠశాల నుంచి బయటకు వెళ్లిపోయారు. ప్రిన్సిపాల్ వెంటనే బాలికలతో వంటలు చేయిస్తుండగా స్థానికులు విషయాన్ని విలేకరులకు తెలియజేయగా వారు అక్కడకు వెళ్లే సరికి పిల్లలను వంట గది నుంచి బయటకు పంపించారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ శమంతకమణిని ప్రశ్నించగా వంటవారు చెప్పకుండా వెళ్లిపోవడంతో బాలికలు స్వచ్ఛందంగా వెళ్లి కూరగాయలు తరుగుతున్నారని చెప్పారు. పాఠశాలలో అన్ని చక్కదిద్దడం కోసం చేస్తున్నానే తప్ప ఎవ్వరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని, ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ పాటిస్తున్నానని వివరణ ఇవ్వడం గమనార్హం.

గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

దేశ ప్రజలకు సేవలందించడం, స్వతహాగా నాయకత్వ లక్షణాలు, విలువలు పెంపొందించుకోవడం, ఆరోగ్యం, విద్య.. ఇలా ఒక్కటే మిటీ విద్యార్థిని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు ఎస్పీసీ (స్టూడెంట్ పోలీస్ క్యాడెట్) విధానం కృషి చేస్తోంది. కేరళలో సత్ఫలితాలు సాధించిన ఈ విధానాన్ని నల్లగొండ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. మొదటగా నాలుగు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, ప్రతి హైస్కూల్ నుంచి 44 మంది విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.



నల్లగొండ: హైస్కూల్‌లో పరేడ్ చేస్తున్న విద్యార్థులు

స్టూడెంట్ పోలీస్ !

- విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఎస్పీసీ విధానం
- నల్లగొండ జిల్లాలో నాలుగు ప్రభుత్వ పాఠశాలల ఎంపిక
- ప్రతి హైస్కూల్ నుంచి 44 మంది 8వ తరగతి విద్యార్థినీవిద్యార్థులకు అవకాశం
- కేరళలో సత్ఫలితాలు సాధించిన ఈ విధానం ఇక్కడ ప్రయోగాత్మకంగా అమలు

నల్లగొండ క్రైం:

స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ (ఎస్పీసీ) విధానాన్ని కేరళ రాష్ట్రం అమలు చేసి అద్భుతమైన ఫలితాలను పొందింది. అక్కడ అమలు చేస్తున్న ఎస్పీసీ లక్ష్యం, విద్యార్థులకు చెబుతున్న పాఠ్యాంశాలు, క్రమశిక్షణ, ప్రభుత్వ ఆశయం తదితర అంశాలపైన ఐదుగురు ఐపీఎస్ అధికారుల బృందం ఆరు నెలల క్రితం కేరళలో పర్యటించింది. ఈ బృందానికి నల్లగొండ జిల్లాలో పనిచేసిన ఎస్పీ ప్రకాశ్‌రెడ్డి నేతృత్వం వహించారు. ఎస్పీసీ వల్ల కేరళ ప్రభుత్వం క్రమశిక్షణ కలిగిన విద్యార్థిని తయారు చేయడం, ఒకరికొకరు గౌరవించుకోవడం, ఉన్నత స్థాయిలో రాణించడం, విలువలు, బాధ్యతలు, సామాజిక సేవ తదితర అంశాల్లో ఫలితాలు వచ్చాయని ప్రకాశ్‌రెడ్డి ప్రభుత్వానికి నివేదించారు.

ఎంపిక చేసేది వీరినే..

ఎంపిక చేసిన పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినీవిద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు కింద పాఠశాల నుంచి 22 మంది బాలురు, 22 మంది బాలికలను ఎంపిక చేస్తారు. వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తారు. జనరల్ నాలెడ్జ్, వందమీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్‌లు ఉంటాయి. వీరికి పోలీస్ యూనిఫామ్‌ను అందించడంతో పాటు సంబంధిత పుస్తకాలు అందిస్తారు. అంతేకాకుండా వీరికి శిక్షణ, పరేడ్ నిర్వహిస్తారు. ఎన్‌సీసీ తరహాలోనే వీరికి పరేడ్ ఉంటుంది. రెండేళ్లపాటు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. రెండు జతల ఖాకీ యూనిఫామ్, స్నాక్స్, షూ, పాఠశాలలో ఇద్దరు పీఈటీలకు నెలకు రూ.1,000 గౌరవ వేతనం ఇస్తారు. ఎస్‌ఐ హోదా కలిగిన యూనిఫామ్‌ను అందజేస్తారు. అవుట్ డోర్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం, కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఖర్చు చేస్తుంది.

నల్లగొండ జిల్లాలో ఎంపికైన పాఠశాలలు

- నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల జెడ్పీ ఉన్నత పాఠశాల.
- నల్లగొండలోని డైట్ హైస్కూల్.
- మిర్యాలగూడలోని బకల్‌వాడ హైస్కూల్.
- కొండమల్లేపల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు.
- ఈ హైస్కూళ్ల నుంచి 22 మంది బాలలు, 22 మందికి బాలికలను ఎంపి చేసి శిక్షణ ప్రారంభించారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

లక్ష్యం ఇదీ..

విద్యార్థులు ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి సమాజ సేవకు ఉపయోగపడేలా మార్చడమే ఎస్పీసీ లక్ష్యం. క్రమశిక్షణ, సమాజంలోని సంబంధాలు, సామాజిక సమస్యలు, మానసిక, శారీరక శిక్షణ, నాయకత్వ లక్షణాలు, సంపూర్ణ ఆరోగ్యం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం, ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు క్రమశిక్షణతో చదువుకునే విధానం వంటి తదితర అంశాలపైన శిక్షణ ఇస్తారు. దాడులు, హత్యలు, అత్యాచార సంఘటనలు జరగకుండా ఒకరి పట్ల ఒకరికి గౌరవం, సహాయ సహకారాలపైన శిక్షణ ఇస్తారు. మొత్తం మీద సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు చేస్తారన్న మాట. ఈ విధానం అమల్లో ఉన్న కేరళలో విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాన్ని చేరుకుని కుటుంబాలు పైకిరావడంతో పాటు సమాజానికి సేవలు చేస్తున్నారు. ఎస్పీసీలో ఉన్న విద్యార్థులు సివిల్ సర్వీసెస్‌లో అత్యధికంగా రాణించినట్లు అధ్యయన బృందం గుర్తించింది. ప్రైవేటు రంగంలో స్థిరపడిన వారు సమాజ సేవకు పాటుపడినట్లు తెలిపారు.

విద్యార్థులకు బోధించే అంశాలు

కుటుంబం, బలమైన సమాజం ఏర్పాటుకు దోహదం చేసే అంశాలు, కుటుంబం సమాజానికి మూల బిందువుగా ఉండే అంశాలను బోధిస్తారు. పిల్లల ప్రవర్తన, కుటుంబంలోని తల్లిదండ్రుల పాత్రను తెలియజేస్తారు. చిన్న కుటుంబం వలన జరిగే నష్టాలు, లాభాలను వివరిస్తారు. భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను తెలియజేస్తారు. సమానత్వపు హక్కు, స్వాతంత్య్రపు హక్కు, దోపిడీని నివారించే హక్కు, మత స్వాతంత్య్రపు హక్కు, సాంస్కృతిక, విద్యావిషయక హక్కులు, రాజ్యాంగ పరిహారపు హక్కు, ఆస్తి హక్కు, అంశాలపైన సంపూర్ణంగా వివరిస్తారు. మార్పులు, చేర్పులు చేసేందుకు పార్లమెంట్ ఆమోదం, దాని పాత్రను తెలియజేస్తారు. ప్రాథమిక విధుల కింద సాధారణ విధులు, నైతిక విధులు, చట్టబద్ధమైన విధులను, లక్షణాలు, నిబంధనలు, మంచిపౌరుడిగా లక్షణాలు, భిన్నత్వంలో ఏకత్వం, భౌగోళిక వైవిధ్యం, గ్రామీణ జీవన విధానం, కుల వ్యవస్థ, మత వ్యవస్థ, వివిధ భాషల సమ్మేళనం, వివిధ రకాల పండుగలు, సంస్కృతీసంప్రదాయాలు.. వాటి ఆవశ్యకత తెలియజేస్తారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు, ఏపీజే అబ్దుల్ కలాం, మదర్ థెరిస్సా, అంబేద్కర్, మిల్ఖాసింగ్, అజింప్రేమ్‌జీ, జ్యోతిరావుపూలే, వివేకానందుడు తదితర మహనీయుల జీవితచరిత్ర, ఉన్నతస్థాయిగా రాణించిన విధానాన్ని విద్యార్థులకు బోధించి ఆదిశగా దృష్టిని మళ్లిస్తారు.

ఇంటర్ వరకు శిక్షణ ఉండాలి



ప్రతి విద్యార్థికి ఇంటర్ వరకు ఇలాంటి శిక్షణ ఉండాలి. ఇలాంటి క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి చేరుకుంటారు. ఎస్పీసీ విధానానికి నేను ఎంపిక కావడంతో ఎన్నో తెలియని అంశాలను శిక్షణలో నేర్చుకున్నా. మానసిక ఒత్తిడిని, ఆరోగ్యం, ఉన్నత చదువులకు ప్రణాళికను తెలుసుకోగలుగుతున్నా.

- గీత, 8వ విద్యార్థిని, నల్లగొండ

శిక్షణ బాగుంది..



పాఠశాల స్థాయిలోనే సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తయారు చేసేందుకు ఇస్తున్న శిక్షణ చాలా బాగుంది. కుటుంబాన్ని, సమాజాన్ని గౌరవించడంతో పాటు దేశానికి సేవ చేసే పౌరులుగా తయారు చేయడం బాగుంది. ప్రతి విద్యార్థి బాధ్యతగల పౌరుడిగా తయారవుతారు.

- మహేశ్, 8వ తరగతి, నల్లగొండ

మహనీయుల బోధనలతో మార్పు



ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఎస్పీసీ వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. మహనీయుల బోధనతో విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకుంటాడు. ఇతరులను గౌరవించడం, సాయం చేయడం శిక్షణలో ఉంటాడు.

- నర్సింహారెడ్డి, ఎస్పీసీ ఉపాధ్యాయుడు

విద్యార్థి భవిష్యత్‌కు బాటలు వేస్తాం



ఎస్పీసీలో చేరిన ప్రతి విద్యార్థి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాం. దేశభక్తి, సమాజంపై గౌరవం, విద్యార్థి భవిష్యత్తు, క్రమశిక్షణ, దేశ సేవకులుగా మార్చేందుకు శిక్షణ ఇస్తున్నాం.ఈ విధానాన్ని ప్రస్తుతం జిల్లాలో నాలుగు హైస్కూళ్లల్లో మాత్రమే ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నాం. మహనీయుల బోధనలతో విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేస్తాం.

- డీవీ.శ్రీనివాసరావు, ఎస్పీ, నల్లగొండ

ఆధ్యాత్మికం

తొలి గురువు!

నేటి నుంచి లతీఫుల్లాషా ఉర్సు ప్రారంభం

- ముస్లింలకు ఖురాన్ బోధించిన సయ్యద్‌షా లతీఫుల్లాఖాద్రీ
- పదేళ్లపాటు నీలగిరి గుట్టపైనే జీవించి అక్కడే సమాధి

నల్లగొండ కల్చరల్:

ఆయన పేదలను అక్కున చేర్చుకున్నాడు. వారికి ఖురాన్‌లోని విషయాలను బోధించి తొలి గురువుగా కొలువబడ్డాడు. ఆయన చెప్పిన ఏ మాటయినా ఇట్టె జరిగిపోతుందని భావించిన ముస్లింలంతా మహిమాన్వితుడని కొలవడం ప్రారంభించారు. ఆయనే సయ్యద్ లతీఫుల్లాషా ఖాద్రీ.

ప్రేమానురాగాలు పంచుతూ..

ఖాద్రీ ఎక్కడో పుట్టి బాగ్దాద్ నుంచి బయలుదేరి మక్కామదీనాకు వెళ్లి గౌస్‌ఏ అజం దస్తగిరి సూఫీ గురువు ఆశీర్వాదాలు పొందాడు. గురువు ఆదేశాల మేరకు మత ప్రచారం నిర్వహించాలని 650 సంవత్సరాల క్రితం భారతదేశం వచ్చి ఢిల్లీలో నిజాముద్దీన్ మతపెద్దలను దర్శించాడు. రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్‌లో ఖాజామోహియిద్దీన్ కిస్తి ఆదేశాల ప్రకారం దక్కన్ ప్రాంతంలో అడుగుపెట్టాడు. అక్కడ నుంచి నల్లగొండకు చేరుకున్నాడు. నల్లగొండను కేంద్రంగా చేసుకుని ఇప్పటి లతీఫ్‌సాహెబ్ గుట్టపై స్థిరపడి ఇక్కడ నుంచి మతప్రచారం ప్రారంభించాడు. గురువు ఆదేశాను సారం ప్రజలందరితో కలిసిమెలసి ప్రేమానురాగాలు పంచుతూ మతప్రచారం నిర్వహించాడు. దాదాపు పదేళ్ల పాటు గుట్టపైనే జీవించి అక్కడే సమాధి పొందాడు. అనంతరం పలువురిచేత మహానీయుడుగా, మహిమాన్వితుడుగా కొనియాడబడ్డాడు.

ఉర్సుకు పటిష్ట బందోబస్తు

నల్లగొండ క్రైం: ఉర్సులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఏఎస్పీ పద్మనాభరెడ్డితో కలిసి ఉర్సు పరిసరాలను పరిశీలించారు. చోరీలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించడంతో పాటు డ్రోన్, సీసీ కెమెరాలు, షీంటీలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

మతాలకతీతంగా..

ఆయన సమాధిపొందిన అనంతరం ఆయన వారసులుగా చెప్పబడుతున్న ముతవలీలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఉర్సును ఘనంగా నిర్వహిస్తున్నారు. లతీఫుల్లా షాఖాద్రీ సమాధి పొందిన చోటును పవిత్రమైనదిగా భావించి ప్రతి సంవత్సరం ఆయన సమాధికి గంధం, పాహితాలు (నైవేద్యం) సమర్పిస్తారు. ఈ ఉర్సు కార్యక్రమంలో హిందు, ముస్లింలు మతాలకతీతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు.



ఉర్సు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న దుకాణ సముదాయాలు, (ఇన్‌సెట్‌లో) ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

ఉర్సు కార్యక్రమాలు

- **మొదటి రోజు (గురువారం) :** నల్లగొండలోని మదీనా మసీదులో అసర్ సమాజ్ పాథిహా ఖాని, సలామ్ రిసాలత్ మాబ్ అనంతరం గంధం ఊరేగింపు ప్రారంభమవుతుంది. గంధం ఊరేగింపు మసీదు నుంచి బయలుదేరి క్లాక్‌టవర్, వన్‌టౌన్, పాతబస్తీ, లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్దకు చేరుకుంది. ఇక్కడ రాత్రి 9గంటలకు పట్టణ ప్రముఖులు ఈ గంధం ఊరేగింపును స్వాగతించి దర్గాషరీఫ్, ప్రాంగణం మెట్ల వద్ద గంధాన్ని మర్యాదపూర్వకంగా స్వీకరించి ముతవలీలకు అందజేస్తారు. రాత్రి 9.30గంటలకు గుట్టపైన దర్గాషరీఫ్ వద్ద ధర్మక్రియ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.
- **రెండో రోజు (శుక్రవారం) :** మస్జిద్‌అహ్వాల్ తాలూక్‌దారిలో జుమా నమాజ్‌కు ముందు మత పెద్దలచే ధార్మిక ప్రసంగాలు, ఫైజానే ఔలియా సయ్యద్ జాఫర్ ఉర్సు ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. జుమా నమాజ్ అనంతరం ఖురాన్ పఠనం, ఫాతిహా ప్రసాద పంపిణీ నిర్వహిస్తారు. మగ్రిబ్ నమాజ్ అనంతరం గుట్టపైన దీపాలంకరణోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 9గంటల నుంచి గుట్ట మెట్ల వద్ద జల్సా అజ్మతె ఔలియా కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ యోహియుద్దీన్ ఖాద్రీ ధార్మిక ప్రసంగం వుంటుంది.
- **మూడో రోజు (శనివారం) :** రాత్రి 9.30గంటలకు హైదరాబాదుకు చెందిన సూఫీ అలి జావెద్ హీన రంగేలి ఆధ్వర్యంలో ఖవ్వాలి కార్యక్రమం మెట్ల వద్ద నిర్వహిస్తారు.

తెలంగాణలో పేరొందిన ఉర్సు



సయ్యద్‌షా లతీఫుల్లాఖాద్రీ ఉర్సు తెలంగాణ ప్రాంతంలోనే పేరొందింది. ఎంతో మహిమాన్వితుడిగా పూజలందుకునే ఖాద్రీ మహానుభావుడు. వందల సంవత్సరాల క్రితమే నల్లగొండలో స్థిరపడి ఇక్కడి ప్రాంతం వారికి సేవలందించాడు. ఆయన మరణించిన అనంతరం ఆయన సమాధి వద్ద ప్రతి సంవత్సరం ఆయన్ని గుర్తు చేసుకుంటూ ప్రార్థనలు చేయడం ముతవలీలుగా మా బాధ్యతగా భావిస్తున్నాం. ఈ ఉత్సవాలకు జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

- బషారత్‌ఖాద్రీ, ముతవలీ


ప్రైవేట్‌కు దీటుగా..

- సత్ఫలితాలు సాధిస్తోన్న చామలేడు ప్రాథమిక పాఠశాల
- ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి కృత్యాధార పద్ధతిలో బోధన
- గుర్రంపోడు మండలంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఒకటిగా గుర్తింపు



విద్యార్థులకు కృత్యాధార పద్ధతిలో పాఠాలు బోధిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి

స్ఫూర్తి



చామలేడు ప్రాథమిక పాఠశాల

గుర్రంపోడు(నాగార్జునసాగర్):

ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఎన్ని వచ్చినా, ప్రలోబాలకు గురిచేసినా విద్యార్థులు తమ ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటున్నారు. కొన్నేళ్లపాటు ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు గ్రామ బడిలో ఉన్న విద్యార్థులను ప్రలోబాలు పెట్టి తీసుకెళ్లేవారు. కానీ రెండేళ్ల క్రితం గుర్రంపోడు మండలం చామలేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు తీసుకున్న లింగంపల్లి కృష్ణమూర్తి ఈ ఏడాది పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాడు. దీంతో పిల్లలందరూ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ఉన్న ఊరిలోనే బడికి వస్తున్నారు. ప్రస్తుతం 80 మంది విద్యార్థులు విద్యనభ్యస్తున్నారు. అంతేకాకుండా మండలంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న కొద్ది పాఠశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

మండలకేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్న ఈ పాఠశాల ప్రైవేట్ పాఠశాలల పోటీకి నిలిచి 80 మంది విద్యార్థులతో కళకలాడుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాఠశాలను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషిచేశారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సక్రమంగా విని యోగించుకుని పాఠశాలలో మౌలిక వసతులను కల్పించారు. మరుగుదొడ్ల నిర్మాణం, మంచి నీటి సౌకర్యం మెరుగుపర్చాడు. గత ఏడాది నుంచి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి గ్రామంలో బడిఈడు పిల్లలను బడిలో చేర్చేలా చేసిన కృషి ఫలితంగా గ్రామస్తులకు పాఠశాలపై విశ్వాసం పెరిగి ఎక్కువ మంది తమ గ్రామ పాఠశాలలోనే చదివిస్తున్నారు.

సమస్యలను అధిగమించి..

ఐదు తరగతులకుగాను ముగ్గురే ఉపాధ్యాయులుగా ఉన్నారు. దీంతో మండల విద్యాధికారి నోముల యాదగిరి వేరే పాఠశాల నుంచి మరో ఉపాధ్యాయురాలిని ఇక్కడికి డిప్యుటేషన్‌పై పంపించారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాలన్నీ ఈ పాఠశాలలో నూరుశాతం అమలు అవుతున్నాయి. కృత్యాధార బోధనతో విద్యార్థులకు బోధన జరుగుతుంది. గోడలపై పాఠ్యాంశాలకు సంబంధించిన బొమ్మలతోను, చార్టులతోనూ పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఉపాధ్యాయుని కృషికి గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా ఆయనకు దక్కింది.

అందరి సహకారంతోనే ..



పాఠశాలను అభివృద్ధి చేయడంలో గ్రామస్తులు, తోటి టీచర్ల సహకారం ఎంతో ఉంది. చామలేడు ప్రాథమిక పాఠశాలలో ఆంగ్లమాధ్యమం గత ఏడాది నుంచి ప్రవేశపెట్టాం. తల్లిదండ్రులు తమ పిల్లలను తమ గ్రామ పాఠశాలల్లోనే చదివించుకోవాలని ఇంటింకి తిరిగి ప్రచారం నిర్వహించాం. దీంతో సత్ఫలితాలు వచ్చాయి.

- లింగంపల్లి కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు





హుజూర్‌నగర్ : నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటు నుంచి సమీప ఎన్‌ఎస్‌పీ కాలువ నీరు ప్రవహిస్తుండటంతో కళాశాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

ఫొటో పంపినవారు : షేక్ జానీ,నేరేడుచర్ల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

శరవేగంగా ఐపీడీఎస్ పనులు

- విద్యుత్ ఆధునికీకరణకు రూ.5.08 కోట్లు మంజూరు
- కొత్తగా ఏర్పాటు చేయనున్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు



నిర్మాణంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పిల్లర్

హుజూర్‌నగర్ :

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐపీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీం) పనులు పట్టణంలో శరవేగంగా సాగుతున్నాయి. లో ఓల్టేజీని నివారించడంతోపాటు శిథిలావస్థలో ఉన్న స్తంభాలు, తీగల మార్పిడి, నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పట్టణానికి రూ. 5. 08 కోట్లు మంజూరు చేసింది. ఐపీడీఎస్‌లో భాగంగా నగరపంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఆధునీకీకరణ పనులను నిర్వహిస్తున్నారు. విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో సదరు కాంట్రాక్టర్ పనులను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పలు ప్రధాన వీధుల వెంట ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎత్తుగా పిల్లర్లను నిర్మించి వాటిపై ఏర్పాటు చేస్తున్నారు. లోఓల్టేజీ గల కాలనీలను గుర్తించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. అంతేగాక పట్టణంలో నూతనంగా ఏర్పడిన గణేష్‌నగర్, ఎస్‌ఎన్.నగర్ కాలనీలతో పాటు పట్టణ శివారు ప్రాంతాల్లో విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పట్టణ పరిధిలో ప్రమాదకరంగా ఉన్న 11 కెవి, ఎల్‌టీ లైన్లను సైతం మార్పిడి చేయనున్నారు. పట్టణంలో మొత్తంగా 70 నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, 800 నుంచి 1200 వరకు నూతన స్తంభాల నిర్మాణం తోపాటు లైన్ల ఏర్పాటుకు ఐపీడీఎస్ పథకం ద్వారా అవకాశం కల్పించారు. ఈ పనులు పూర్తయితే పట్టణంలో ఎక్కడా లో ఓల్టేజీ సమస్య ఉండదని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఉండవని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదు ..



ఐపీడీఎస్ పథకం ద్వారా ప్రస్తుతం పట్టణంలో చేపడుతున్న పనులు పూర్తయినట్లయితే విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు, లైన్ల మార్పిడితోపాటు లోఓల్టేజీ నివారణకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం.

శివశంకర్, విద్యుత్ ఏఈ, హుజూర్‌నగర్

న్యూస్ బాక్స్

ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే సర్వేలు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

హుజూర్‌నగర్ : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పులిచింతల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీ మాస్ రాష్ట్ర కమిటీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, శీలం శ్రీను, పిట్టల నాగేశ్వర్‌రావు, వెంకటనారాయణ, వీరస్వామి, శ్రీను, వెంకన్న, అహ్మద్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్ : పట్టణ ప్రజలంతా స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన పెంచుకోవాలని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 5, 6,7 వార్డుల్లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంకణాల పుల్లయ్య, జక్కిశ్రీనివాస్, మీసాల కిరణ్, కమిషనర్ కె.నర్సింహ, సూర్య నారాయణ సిబ్బంది ఉన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

నేరేడుచర్ల : పాలకీడు మండలం హనుమయ్యగూడెంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాలకీడు మండలం హనుమయ్యగూడెంలో రోడ్లపై పారుతున్న మురుగునీటిని పరిశీలించి మాట్లాడారు.

శోభాయాత్రను జయప్రదంచేయాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్ : పట్టణంలో ఈనెల 8న జరిగే శ్రీవేణు గోపాల శ్రీ సీతారామచంద్రస్వామి శోభాయాత్ర ను జయప్రదం చేయాలని ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు, భాగవత భక్త మండలి సభ్యులు కోరారు. బుధవారం శోభాయాత్ర నిర్వహణపై నగర పంచాయతీ చైర్మన్ దొంతగానిశ్రీనివాస్‌గౌడ్‌తో వారు చర్చించారు. ఈ సందర్భంగా శోభాయాత్ర నిర్వహించే ప్రధాన వీధిని పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ. కొండారెడ్డి, అభివృద్ధి సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

చివరి భూములకు సాగు నీరందించాలి

హుజూర్‌నగర్ : ఎన్‌ఎస్‌పీ కాలువ చివరి భూములకు సాగు నీరందించాలని సీపీఎం మండల కార్యదర్శి ములకలపల్లి సీతయ్య కోరారు. బుధవారం మండలంలోని శ్రీనివాసపురంలో ఆ పార్టీ నాయకుడు పారుపల్లి పిచ్చయ్య 15వ వర్ధంతిలో కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. ఎన్‌ఎస్‌పీ అధికారులు అమరవరం, అమరనగర్, శ్రీనివాసపురం, లింగగిరి గ్రామాల వ్యవసాయ భూములకు సాగునీరందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎం.నర్సింహాచారి, పి. హుస్సేన్ ,గోపరాజు, వెంకటరెడ్డి, రాంరెడ్డి, వెంకయ్య, శౌరి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెంలోని పాఠశాల వీధిలో నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ. 3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ బారెడ్డి సీతారాంరెడ్డి ప్రారంభించారు.

దాతల చేయూత అభినందనీయం



మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు దాతలు చేయూత అందించడం అభినందనీయమని జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేయడంతోపాటు, పరీక్ష ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ఊరె వెంకయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

నేరేడుచర్ల : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాలకీడు మండలం గుడుగుంట్లపాలెం సర్పంచ్ భూపిపల్లి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన గ్రామంలో నిర్వహించిన గ్రామాభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీవోటీలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, కార్యదర్శి నాగపద్మజ, హెచ్ఎం వెంకటేశ్వర రావు, ఉపసర్పంచ్ కిష్టపాటి పద్మ, తదితరులున్నారు.

సాయి బృందం పాదయాత్ర

గరిడేపల్లి : పాదయాత్ర ద్వారా సాయి భక్తులు గ్రామాల్లో సాయితత్వాన్ని బోధించడం గొప్ప విషయమని రిటైర్డ్ తహసీల్దార్ వీర్లపాటి రామారావు అన్నారు. బుధవారం మండలంలోని సర్వారంలో గరిడేపల్లి సాయి బృందం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా షిర్డీ ఆలయ గురూజీ జుత్తిగ రవి కుమార్ పాదయాత్రకు సహకరించిన పలువురిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి అనంతరం మాట్లాడారు.

లోకల్ వాయిస్

పకడ్బందీగా చట్టాలు అమలు చేయాలి



హుజూర్‌నగర్ : మహిళల రక్షణకు ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. రోజు రోజుకు మహిళలపై వేధింపులు, దాడులు పెరిగిపోవడం వల్ల మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

కామిశెట్టి రజని, కౌన్సిలర్

చివరి భూములకు నీరందించాలి ..



హుజూర్‌నగర్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని మేజర్, మైనర్ కాలువల కింద చివరి భూములకు సాగు నీరందించాలి. రైతులు వరినార్లు పోసుకొని సాగునీటి కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

భీముడునాయక్, మఠంపల్లి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

నేడు రంగస్థల కళాకారుల కమిటీ ఎన్నిక

మఠంపల్లి : మండల కేంద్రంలోని జ్యోతిప్రకాశ్ యువజన నాట్య కళామండలి కార్యాలయంలో ఈనెల 4న ఉదయం 11 గంటలకు నియోజక వర్గ స్థాయి రంగస్థల కళాకారుల సమావేశం, నూతన కమిటీ ఎన్నిక నిర్వహిస్తున్నామని కళానాట్య మండలి అధ్యక్షుడు బోనగిరి ప్రకాశ్ బాబు బుధవారం తెలిపారు.

ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి



నేరేడుచర్ల : నివాళులర్పిస్తున్న టీమాస్ నాయకులు



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంఈఓ లక్‌పతి

నియోజకవర్గ వ్యాప్తంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళాభ్యుదయానికి ఆమె చేసి కృషి కొనియాడారు. కొన్ని పాఠశాలల్లో క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయలను సన్మానించారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్ష

చింతలపాలెం : మంద కృష్ణ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం చింతల పాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ కార్యకర్తలు అమరబోయిన శ్రీనివాస్, జియాలుద్దీన్, చింతిరాల బాలచంద్రుడు, చిలక ఏసు, శ్రీను, నాగేశ్వరరావు, సైదమ్మ, మంగమ్మ, మరియదాస్, పిచ్చయ్య, రామా రావు, శ్రీను, రవి, శేఖర్, నాగేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతు

మేళ్లచెరువు : మందకృష్ణ మాదిగ చేస్తున్న దీక్షకు మద్దతుగా బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో దేవపంగు ఆరోణు, చిలక నాగేశ్వరరావు, వై.కొండలు, శ్రీకాంత్, భాస్కర్, డెక్కం రామనాథం, నాగ భూషణం, విజయ్, చిన్నపంగు వెంకన్న, కన కయ్య, మధు, తిరుపతి పాల్గొన్నారు.

గిరిజనులపై దాడులు అమానుషం

నేరేడుచర్ల : జాన్‌పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని చెరువుతండా సమీపంలో గిరిజను లపై అటవీ శాఖ అధికారులు దాడులు చేయడం అమానుషమని టీమాస్ జిల్లా కన్వీనర్ ధీరావత్ రవినాయక్, జిల్లా నాయ కుడు కె. అనంత ప్రకాశ్ అన్నారు. బుధవారం వారు చెరువుతండాలోని 346 సర్వే నంబర్‌లో గిరిజన మహిళా రైతు రమావత్ అంబాలికి ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల భూమిని పరిశీలించి వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ట్రాక్టర్‌తో భూమిని చదును చేసుకుంటుండగా అటవీ సిబ్బంది దుర్భాష ణలు ఆడుతూ కొట్టడం హేయమైన చర్య అన్నా రు. వారి వెంట టీమాస్ నాయకులు, కార్యకర్తలు రాజు నాయక్, శివనాయక్, కృష్ణ, నాగేశ్వరరావు, బాలు, భద్రు, లకుపతి తదిత రులున్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల : పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను ఆ సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఎంపీడీఓ నాగపద్మజ, ఈఓపీ ఆర్‌డీ జ్యోతిలక్ష్మి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీప్లా నాయక్, నాయకులు కాటయ్య, వెంకటేశ్వర్లు, విజయ, పద్మావతి, నర్సింహస్వామి తదితరులున్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నేరేడుచర్ల : మండలంలోని రాంపురంలో పశువైద్యశాఖ ఆధ్వ ర్యంలో బుధవారం 498 గేదెలకు, 27 ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువై ద్యాధికారి రవి నాయక్, సర్పంచ్ చింతమల్ల సైదులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నాగిరెడ్డిగూడెంలో..

పాలకీడు మండలం నాగిరెడ్డిగూడెంలో బుధవారం పశువై ద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 291 గేదెలకు 17 ఆవులకు ఉచిత గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేశారు. కార్యక్ర మంలో ఎల్ఎస్ఏ వెంకన్న, గోపాలమిత్ర ఉన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : టీఎస్‌యూటీఎఫ్ 2018 సంవత్సర క్యాలెండర్‌ను గరిడేపల్లిలో ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు బి. నాగేశ్వరరావు, ఆర్. రవీందర్‌ల బుధవారం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె. రాంరెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, సీహెచ్ వెంకటరెడ్డి, కె. బాలసై దిరెడ్డి, బి. నాగేశ్వరరావు, ఆర్. రాంబాబు, సిహెచ్ సైదులు, వై. సైదిరెడ్డి, కె. హరికృష్ణ, బి. కోటేశ్వరరావు, వై. శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

దేవన్న ఎంపికపై హర్షం

గరిడేపల్లి : ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు సుంపాక దేవన్నను ఎంపిక చేయడంపై ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కడప పెంటయ్య మాదిగ బుధ వారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లా కేంద్రంలో ఈ నెల 6, 7 తేదీల్లో టీఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు జరుగనున్నాయని అన్ని మండ లాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు హాజరై శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట వెంక టనారాయణ, బుడిగె వెంకన్న,ఆదూరి సుధాకర్ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నేరేడుచర్ల : మండలంలోని అన్ని వర్గాలవారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని చిల్లేపల్లిలో టీమాస్ ఆధ్వ ర్యంలో జరిగిన సామాజిక తరగతుల స్థితిగతులపై నిర్వ హించిన సర్వే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో నాయకులు సంపత్, అంజయ్య, వెంకటయ్య, లింగయ్య, సైదులు, ముసలయ్య తదితరులున్నారు.

పాలకీడులో..

దళితులు, గిరిజనులకు మూడు ఎకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ధీరావత్ రవినాయక్ అన్నారు. బుధవారం ఆయన పాలకీడు మండల కేంద్రంలో టీమాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గుండ్రజోజిరెడ్డి, మట్టేష్, ధనమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోరాటంతోనే డ్రైయినేజీ నిర్మాణం'

నేరేడుచర్ల : సీపీఐ పోరాటంతోనే స్థానిక చింతలబజార్ లో గ్రామపంచాయతీ వారు డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ధనుం జయనాయుడు అన్నారు. బు.దవారం ఆయన నేరేడుచర్లలో మాట్లా డుతూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు చేపట్టడంతో స్థానిక స ర్పంచ్ సఫావత్ శ్రీను నాయక్ డ్రెయినేజీ నిర్మా ణానికి ముం దుకు వచ్చార న్నారు. ఆయన వెంట బొడ్డుపల్లి సుందరయ్య, తదితరులు ఉన్నారు.

రోడ్డుపై బైఠాయించిన వృద్ధులు

చింతలపాలెం : మూడు నెలలుగా సకాలంలో పింఛన్ ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన వృద్ధు లు రోడ్డుపై బైఠా యించి నిరసన తెలిపిన సంఘటన మండలంలోని దొండపాడులో బుధవారం చోటు చేసుకుంది. పింఛన్ కోసం గ్రామపంచాయతీ ఆఫీస్ వద్దకు ప్రతిరోజూ వచ్చి నిరీక్షించి వెళ్లాల్సి వస్తోందని వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచి పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి వారికి నచ్చజెప్పి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈవిషయమై తపాల అధికారి చంద్రశేఖర్ వివరణ కోరగా కొత్త సాఫ్ట్‌వేర్‌తో సిగ్నల్ సరిగా లేకపోవడం వల్ల పంపిణీ ఆలస్యమతోందన్నారు. .



రోడ్డుపై బైఠాయించిన వృద్ధులు

Zone Guide

సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్

మఠంపల్లి : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న విజయకుమారిని బుధవారం హన్మకొండలో సావిత్రి బాయి పూలే అవార్డుతో ఘనంగా సత్కరించారు.



సత్కరిస్తున్న నిర్వాహకులు

ఉపాధ్యాయుడికి సన్మానం

మేళ్లచెరువు : మండలంలోని కప్పలకుంట తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల గ్రూప్ 1 ఫలితాల్లో జిల్లా అధికారిగా ఎంపికైన కొండపల్లి శ్రీరామ్‌కు బుధవారం ఎమ్మార్సీ భవనంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సైదానాయక్, పలువురు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



శ్రీరామ్‌ను అభినందిస్తున్న ఎంఈఓ

పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ

మేళ్లచెరువు : మేళ్లచెరువు ,చింతలపాలెం మండలాల పాఠ శాల యాజమాన్య కమిటీలకు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీలో శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

చింతలపాలెం : మండలంలోని దొండపాడు రామాలయం, సీతాపురంలో గల శ్రీ భూసమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం లో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారులు నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, రామా లయ మాజీ చైర్మన్ మధిర వెంకటరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ మేజర్‌కు గండి

నేరేడుచర్ల : పాలకీడు మండలంలోని బొత్తలపా లెం గ్రామ శివారులో బుధవారం జాన్‌పహాడ్ మేజర్‌కు గండి పడడంతో పంట పొలాలు నీటము నిగాయి. జాన్‌పహాడ్ మేజర్ కాల్వ కట్ట మరమ్మతులు సరిగా చేపట్టకపోవడంతో పాటు ఎన్ఎస్‌పీ అధికారులు కాల్వలోని చెట్లను తొలగించకపో వడంతో నీరు ఉధృతంగా ప్రవహించి కాల్వకట్ట తెగడంతో సుమారు 20 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయని రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని ఆర్‌వి అప్పారావు పరిశీలించారు. ఎన్ఎస్‌పీ అధికారులతో మాట్లాడి గండిని యుద్ధప్రతిపాదికన పూడిపిస్తామని హామీ ఇచ్చారు.



దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

చింతలపాలెం : మండలంలోని దొండపాడులో దివ్యాంగులకు బుధవారం బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి సత్యనారాయణ, వీహెచ్‌పీఎస్ మండల నాయకు లు రాజ్యలక్ష్మి, జ్యోతి, కోటమ్మ, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

హలో సాక్షి..
కోదాడ 97053 46214,
కోదాడ అర్బన్ 90102 01870,
కోదాడ రూరల్ 9640422134
చిలుకూరు 97053 46211,
నడిగూడెం 97053 46210,
మునగాల 97053 46213,
మోతె 90101 33006
అనంతగిరి 80996 59291

సాక్షి సూర్యాపేట
మన కోదాడ
గురువారం | జనవరి | 4 | 2018





కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో శ్లోక గ్యాస్ ఏజెన్సీ వెనుక వీధిలో డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు డ్రెయినేజీలు నిర్మించేలా చర్య తీసుకోవాలి.

- ఫొటో పంపిన వారు : రాజమహేందర్, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

పేదలకు వరం.. ప్రభుత్వ విద్య

- మోడల్, కస్తూరిబా పాఠశాలల ఏర్పాటుతో 'ప్రైవేటు' జోరుకు బ్రేక్
- పాఠశాలల్లో చేరడానికి ఆసక్తి చూపుతున్న విద్యార్థులు

మునగాల : మండల కేంద్రంలో గతంలో ప్రైవేటు పాఠశాలల జోరు విపరీతంగా ఉండేది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో ప్రభుత్వం మునగాల మండలానికి మోడల్‌స్కూల్, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాలను మంజూరు చేసింది. గణపవరం రోడ్‌లో 2011లో కస్తూర్బా పాఠశాలను ప్రభుత్వం నిర్మించింది. 2013లో రూ.రెండుకోట్ల వ్యయంతో మోడల్‌స్కూల్‌ను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాలలో 189మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించింది. కాగా మోడల్ స్కూల్‌లో 6 నుంచి పదవ తరగతి వరకు 484 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 188మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మోడల్‌స్కూల్ ప్రాంగణంలో ఉన్న వసతి గృహంలో 100 మంది విద్యార్థినులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. రెండు విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించడంతో ప్రైవేటు పాఠశాలల జోరుకు కొంత మేరక బ్రేక్‌పడింది. రెండు పాఠశాల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన జరుగుతోంది. దీంతో పేదవర్గాల వారు తమ పిల్లలను ఈపాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపిస్తున్నారు.



మునగాలలోని మోడల్‌స్కూల్ భవనం

సౌకర్యాలు బాగున్నాయి



నేను కస్తూర్బా పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందాను. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నాను. మా పాఠశాలలో వసతి సౌకర్యాలు బాగున్నాయి. విద్యా బోధన బాగానే ఉంది.

- హేమలత, పదో తరగతి, కస్తూరిబా పాఠశాల

అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



మా పాఠశాలలో అన్ని వసతులు బాగానే ఉన్నాయి. పాఠశాల ముందు భాగంలో మాత్రమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్ని వైపుల ఏర్పాటు చేయాలి.

- ప్రత్యేక అధికారి, కస్తూరిబా పాఠశాల

న్యూస్ బాక్స్

విద్యార్థులకు దాత వితరణ

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం నుంచి మార్చి 14వరకు సాయంత్రం వేళల్లో ఉచితంగా అల్పాహారాన్ని అందించడానికి పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ముత్తవరపు రామారావు ముందుకు వచ్చారు. అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఎంఈఓ గోపతి గోపయ్య సంక్షంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సలీమా, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

కోదాడఅర్బన్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్ అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు బుధవారం పట్టణానికి చెందిన పాలూరి సత్యనారాయణ, శివనాయుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో చల్లా హరిబాబు–జ్యోతి, పందిరి శ్రీనివాసరెడ్డి–జ్యోతి, గార శ్రీనివాసులు–విజయలక్ష్మి దంపతులు అన్నదానం నిర్వహించారు.

మహిళా మండలిలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

కోదాడఅర్బన్ : నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని మహిళామండలిలో బుధవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహిళామండలి సభ్యులు ఇమ్మడి భాగ్యలక్ష్మి, కొత్తూరు విజయ ఇమ్మడి కల్పన, ముదిరెడ్డి కౌసల్య, శాంత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి తరలిన నాయకులు

కోదాడఅర్బన్ : డప్పు, చెప్పు కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలనే డిమాండ్‌తో బుధవారం కలెక్టరేట్ ముట్టడికి కోదాడ నుంచి సంఘం నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు. చింతా బాబు జెండా ఊపి ర్యాలీప్రారంభించారు

సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఆర్డీఓ

కోదాడఅర్బన్ : గ్యాస్ ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్య తీసుకుంటామని కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్ హెచ్చరించారు. బుధవారం కోదాడ పట్టణంలోని శ్రీశ్రీ గ్యాస్ ఏజెన్సీలో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు విక్రయించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఏజెన్సీని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కోదాడ తహసీల్దార్ శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఉద్యానవన శాఖ కార్యాలయం ప్రారంభం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉద్యానవనశాఖ(హార్టీకల్చర్) కార్యాలయాన్ని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ నియోజకవర్గ అధికారి రవినాయక్, మండల అధికారి ఇస్మాయిల్, పలువురు రైతులు పాల్గొన్నారు.

నీటికోసం రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న రైతులు

కోదాడఅర్బన్ : మండల పరిధిలోని తమ్మర గ్రామం రైతుల పొలాలకు కొత్తగూడెం మేజర్ ద్వారా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామానికి చెందిన పలువురు రైతులు పట్టణంలోని ఎన్ఎస్‌పీ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కొత్తగూడెం మేజర్‌కు విడుదల చేస్తున్న నీళ్లు శాంతినగర్ కాలువ దాటి రావడం లేదని, దీనివల్ల వరినార్లు, పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ఎస్‌పీ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కృష్ణా బోర్డు నిర్ణయం ప్రకారం 40 టీఎంసీలు నీరు రావాల్సి ఉండగా కేవలం 25 టీఎంసీలు మాత్రమే వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో తాము నీరందించలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసరావు, ప్రసాద్, పొనుగుపాటి శ్రీను, జనార్దన్‌రావు తదితరులున్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

కోదాడఅర్బన్ : రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని టీఆర్ఎస్ నియోకవర్గ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మునగాల మండలంలోని మాధారం గ్రామానికి చెందిన 20 ముస్లిం కుటుంబాలు పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కోదాడ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు. వీరికి శశిధర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎంపీపీ నాగేంద్రబాబు, లింగారెడ్డి, వెంకటనారాయణ, భాస్కర్, కవిత ఉన్నారు.



కండువా కప్పి ఆహ్వానిస్తున్న శశిధర్‌రెడ్డి

లోకల్ వాయిస్

24గంటల విద్యుత్ వద్దు



మునగాల : రైతులకు అందిస్తున్న 24గంటల విద్యుత్ సరఫరా అంతగా ఉపయోగం లేదు. రోజుకు 12గంటలు విద్యుత్ సరఫరా చేస్తే చాలు. 24గంటల విద్యుత్ సరఫరా వల్ల భూగర్భ జలాలు పడిపోతాయి. నీటి సమస్య తలెత్తుతుంది.

-మేదరమెట్ల వెంకటేశ్వరరావు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : సప్తగిరి ఎల్ఎల్‌బీ
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : హే పిలగాడ

శ్రీ వరితో అధిక దిగుబడులు

నడిగూడెం : శ్రీ వరి పద్ధతితో అధిక దిగబడి పొందవచ్చని మండల వ్యవసాయాధికారి ఎండి.జానిమియా తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రత్నవరం, తెల్లబెల్లి సేంద్రియ వరి క్లస్టర్ పరంపరాగత్ కృషి యోజన వికాస యోజన పథకం ఆధ్వర్యంలో శ్రీ వరి పద్ధతిలో నాటు పెట్టే విధానాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నారాయణరావు, కొల్లు వీరయ్య, ఏఈఓ టి.వినోద్, సంజీవరెడ్డి,బాబూరావు, చంద్రమౌళి, దేవిరెడ్డి ఉన్నారు.



శ్రీ వరి పద్ధతిలో వరి నాటుతున్న కూలీలు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

నియోజకవర్గ వ్యాప్తంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిద సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళాభ్యుదయానికి ఆమె చేసి కృషి కొనియాడారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయలను సన్మానించారు.



కోదాడ : నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ , తదితరులు



మోతె : కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



నడిగూడెంలో..



యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న శివరామకృష్ణ

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి : సీఐ

మునగాల : మునగాల పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీఐ ఎస్.శివశంకర్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మునగాల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఐకి టీఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఎల్.నాగబాబు, నల్లపాటి నాగేశ్వరరావు. సీపీఎం మండల పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



సీఐని అభినందిస్తున టీఆర్ఎస్ నాయలు

సీపీఎం నాయకుడి మృతి

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు నోసిన వెంకన్న(60) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. ఆ పార్టీ మండల కార్యదర్శి కాసాని కిషోర్, మాజీ కార్యదర్శి కొరట్ల శ్రీనివాస్ తదితరులు వెంకన్న మృతదేహానికి నివాళులర్పించారు.

సేంద్రియ వ్యవసాయంతో లాభాలు

మోతె : రైతులు సేంద్రియ వ్యవసాయం సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయధికారి పి. రజిని అన్నారు. బుధవారం మండల పరిధిలో విభాళాపురం క్లస్టర్‌లో రైతులకు పికెవివై(పరంపరాగత్ కృషి విజ్ఞాన యోజన పథకం)పై జరిగిన అవగాహన సదస్సుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో సేంద్రియ వ్యవసాయం చేసేందుకు 50 మంది రైతులను ఎంపిక చేశామని తెలిపారు. అనంతరం ఎఎస్‌బి, సుడోమోనాస్, వర్మిబెడ్స్ కలిపిన సేంద్రియ ఎరువులు పంట పొలాల్లో వాడడం వల్ల వచ్చే ప్రయోజనాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం ఉషశ్రీ,, రైతులు రణబోతు వెంకటరెడ్డి,దేవరం సత్యనారాయణ, బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి ఉన్నారు.



ఎరువుల ప్యాకెట్లు అందిస్తున్న ఏఓ

ఆక్రమణలను తొలగించాలి

నడిగూడెం : మండల కేంద్రంలోని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలంటూ బుధవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఎంపీడీఓ శాంతకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసాని గోపీనాద్, మామిడి రామక్రిష్ణ, కాసాని సతీష్ తదితరులున్నారు.

ఏఎస్ఐగా పదోన్నతి

కోదాడఅర్బన్ : కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఆనంద్‌నాయక్ ఎఎస్ఐ పదోన్నతిపై హుజూర్‌నగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కోదాడ రూరల్ సీఐ కార్యాలయంలో ఆయనను రూరల్ సీఐ రవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటలు పెంచాలి

అనంతగిరి : కాలువ చివరి భూముల రైతులు పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ శశధర్‌రెడ్డి అన్నారు. ఆయన వ్యవసాయక్షేత్రంలో చేపట్టిన పండ్లతోటల పెంపకాన్ని బుధవారం ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండ్లతోటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉద్యాన వన శాఖాధికారి రవినాయక్, ఇస్మాయిల్, రైతులు,ఉద్యావనవన సిబ్బంది తదితరులు ఉన్నారు.

Zone Guide

5న జాతీయ ప్రార్థనా దినోత్సవం

కోదాడఅర్బన్ : జాతీయ ప్రార్థనా దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీ సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో స్వచ్ఛ భారత్, బంగారు తెలంగాణ కోసం నిర్వహించే ప్రార్థనల్లో అధిక సంఖ్యలో క్రైస్తవులు, పాస్టర్లు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ దుర్గం ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరక్టర్ నెమ్మాది భాస్కర్‌లు కోరారు. బుధవారం కోదాడ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వారు కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె.సుదర్శనం, పాస్టర్లు ముల్లంగి జాకోబు, మాడుగుల సుందర్‌రావు, యోషయా, రమేష్, మత్తయి, డేవిడ్, రాజేష్, పాల్‌చారి, జెజె.సామెల్‌సన తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులు ప్రారంభం

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థులకు వృత్తి విద్యలో కోర్సుల్లో భాగంగా బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్ అండ్ ఇన్సూరెన్స్, రిటైల్ కోర్సులను మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ సాయి ఈశ్వరి, నిర్వాహకుడు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్రీఆర్స్ అమలు తీరు పరిశీలన

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో త్రీఆర్స్ అమలు తీరుపై బుధవారం విద్యాశాఖ రాష్ట్ర స్థాయి మానిటరింగ్ బృందం సభ్యులు ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థుల కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు, ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి మానిటరింగ్ సభ్యులు మల్లికార్జునశర్మ, శ్రీనివాసరావు, రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్, ప్రిన్స్‌పాల్ సాయి ఈశ్వరి తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ధర్నా

కోదాడఅర్బన్ : మంద కృష్ణమాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీదేవికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఏపూరి రాజు, సంఘం నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, ఉపేంద్ర, ఏపూరి సత్యనారాయణ, ఒగ్గు ఏసోబు ఉన్నారు.

చిలుకూరు : మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చిలుకూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి కోటేష్, మండల అధ్యక్షుడు కందుకూరి రామయ్య పాల్గొన్నారు.

అనంతగిరి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షుడు బొడ్డు కుటుంబరావు మండల ప్రధాన కార్యదర్శి మీసాల వెంకటేశ్వర్లు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కొత్తపల్లి సైదమ్మ, కొత్తపల్లి బాబు పాల్గొన్నారు.

నడిగూడెం : మంద కృష్ణ మాదిగ దీక్షకు మద్దతుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఒక రోజు నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దున్నా రాజుమాజీ మండల అధ్యక్షుడు గూడపూరి పున్నయ్య, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, నూకపంగు గుర్వయ్య, రేణుబాబు, కుమారి, నవ్య, భార్గవి, నాగేంద్రబాబు తదితరులున్నారు.

మునగాల: శాంతియుతంగా ఉపవాస దీక్ష చేపట్టిన మంద కృష్ణ మాదిగను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బుర్రి శ్రీరాములు తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో డి.స్టాలిన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, జానయ్య, వెంకన్న,గుర్వయ్య తదితరులున్నారు.



• రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్త



నాగారం: ఫణిగిరి గ్రామశివారులో రోడ్డుకు ఇరువైపులా స్థానికులు పెంటమట్టి, చెత్తచెదారం చేయడంతో పారిశుద్ధ్యం సమస్యతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు

- గ్రామాల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు
- పట్టించుకోని అధికారులు

తుంగతుర్తి: ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కుతూ గ్రామాల్లో బెల్ట్‌షాపుల్లో మద్యం ఎరులై పారుతుంది. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించవద్దని నిబంధనలు కఠినం చేసినా ఫలితం మాత్రం శూన్యం. ప్రతి గ్రామాల్లో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో 112గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో 10 నుంచి 20 వరకు బెల్ట్‌షాపులు దర్శనం ఇస్తున్నాయి. మండల కేంద్రాల్లో అయితే 60 నుంచి 70 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. మందుబాబులకు 24గంటలు మద్యం అందుబాటులోనే ఉంటుంది. బెల్ట్ షాపుల ఎదుట గంటల తరబడి తిష్టవేసి, మద్యం సేవిస్తున్నా కట్టడి చేసే వారి కరువయ్యారు. గ్రామాల్లో మద్యం దుకాణదారులు ఎక్కువ ధరలకు విక్రయిస్తూ మందుబాబుల జే బులకు చిల్లులు పెడుతున్నారు. బె ల్ట్‌షాపుల్లో ఒక్కో బాటిల్‌పై ఎమ్మార్పీ రేటు కన్న రూ.30 నుంచి 50 వ రకు అధికంగా వసూలు చేస్తున్నా రు. అయినా ఎక్సైజ్ శాఖ, పోలీసు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో బెల్ట్‌షాపుల్లో వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది. గ్రామాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించడంతో మందుబాబులు మద్యం సేవించి స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మద్యం దుకాణాల వద్ద ఘర్షణలు కూడా చోటు చేసుకోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఎక్సైజ్‌శాఖ వారు స్పందించి మద్యం షాపులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



బెల్ట్‌షాపుల్లో నిల్వ ఉంచిన మద్యం

బెల్ట్‌షాపులను అరికట్టాలి..



గ్రామాల్లో బెల్ట్‌షాపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గ్రామాల్లో ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని బెల్ట్‌షాపులను అరికట్టాలి.

పెదబోయిన అజయ్, తుంగతుర్తి

న్యూస్ బాక్స్

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



వీఆర్వోను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

తిరుమలగిరి: ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని, విరమణ పొందిన తరువాత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎంపీపీ కొమ్మినేని సతీష్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా పని చేస్తున్న భాస్కర్‌రావు ఉద్యోగ విరమణ సభ బుధవారం కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్‌రావు దంపతులను పూల మాలలు వేసి జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్, గ్రామ సర్పంచ్ హరిశ్చంద్రనాయక్, తహసీల్దార్ ఎల్లేషం, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఆర్ఐ జలేంధర్‌రావు, వీఆర్వోలు ముత్తయ్య, సోమయ్య, శోభ, ప్రకాష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వంద శాతం ఓడీఎఫ్ సాధించాలి

అన్ని గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపీపీ సతీష్ కోరారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి ఫీల్డ్ అసిస్టెంట్ల రివ్యూ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఉమేష్‌చారి, సూపరింటెండెంట్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



కుటుంబాన్ని పరామర్శిస్తున్న సామేలు

తుంగతుర్తి : మండల పరిధిలోని మానాపురం గ్రామానికి చెందిన టీఆర్ ఎస్ కార్యకర్త బానోతు జగన్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు శాగంటి యాదగిరి, పూర్ణనాయక్, మధు, రమేష్, వెంకన్న ఉన్నారు.

హామీలను అమలు చేసిన ఘనత టీఆర్ఎస్‌దే



నాగారం: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



కర్విరాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్ కుమార్

నాగారం: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శాంతినగర్‌లో కాంగ్రెస్‌కు చెందిన సుమారు 100మంది కార్యకర్తలు, పసునూర్ ఎంపీటీసీ గుగులోతు సుజాత ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. శాంతినగర్, పసునూర్, లక్ష్మాపురం గ్రామాలకు రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. పసునూర్ ఆవాస గ్రామాలైన శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నాగారం–తుంగతుర్తి డబుల్‌రోడ్డు పనులు ప్రారంభమైనటు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ గుంటకండ్ల అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని అంబయ్య, శోభన్ బాబు, నర్సింహ్మారెడ్డి, ఉప్పలయ్య, శ్రీనివాస్, రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు హుస్సేన్, బడేసాబ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

తుంగతుర్తి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కర్విరాల, గానుగుబండ గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన 100 కుటుంబాల కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కర్విరాలలో రూ.10లక్షలతో సీసీరోడ్లకు నిధులు మంజూరు చేసినట్లు, ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బండారి శ్రీను, వెలుగు భాస్కర్, సోమేష్, శ్రీను, సుమన్, శంకర్, శేఖర్, యాకయ్య, వీరయ్యలు, అంజయ్య, పోలేపాక రవి, సతీష్, పురుషోత్తమ్, లక్ష్మినర్సులు ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కల్లెట్లపల్లి శోభన్, గుడిపాటి సైదులు, దాయం విక్రంరెడ్డి, సత్యనారాయణ, సీతయ్య, రాములుగౌడ్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే

మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్తలు గుండగాని శ్రీనివాస్, పోలేపాక వెంకన్నలు ఇటివల జరిగిన ఘర్షణలో గాయపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వారిని పరామర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగయ్య, వెంకటనారాయణ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మద్దిరాల: మండల పరిధిలోని పోలుమల్లలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాతూరి లింగారెడ్డి తల్లి పాతూరి సీతమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆమె మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ ఎస్‌ఎ.రజాక్, దుగ్యాల రవీందర్‌రావు, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ఉప్పలయ్య, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, యాదగిరి, నాగార్జున, వెంకన్న, మోడె వెంకన్న, మధుసూదన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్ష

తుంగతుర్తి: ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో శాంతియుతంగా ఉపవాస దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్‌ల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసీం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దర్శనం శేఖర్, ఎంఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి తడకమళ్ల రవి, నాయకులు శ్రీకాంత్, ఎల్లయ్య, ప్రవీణ్, దాసు, నవీన్, వెంకటేష్, మహేష్, కృష్ణ, శివాజీ, సాయి, సతీష్, పాల్గొన్నారు.

మంద కృష్ణను అరెస్టు చేయడం దారుణం

మద్దిరాల : దళితుల హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బర్పటి ఉపేందర్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వెంటనే మంద కృష్ణ మాదిగను విడుదల చేయకుంటే ధర్నాలు నిరసనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వెంకన్న, మల్లయ్య, రాజు, రాంపాక రాజు, సాయి బాబు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మల్లీశ్వరి : మిడిల్ క్లాస్ అబ్బాయి
వెంకటేశ్వర : హలో

12



మన తుంగతుర్తి

సాక్షి సూర్యాపేట

గురువారం । జనవరి । 4 । 2018

కలెక్టరేట్ ముట్టడికి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నూతనకల్: చెప్పుకుట్టి, డప్పుకొట్టే వృత్తి కళాకారులకు రూ.2వేల పెన్షన్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు మండల కేంద్రం నుంచి తరలివెళ్లారు. వారిలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దంతాల వెంకటయ్య, కొమ్ము శ్రీనివాస్, సుజాత, గంగమ్మ, లచ్చయ్య, మల్సూర్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

తుంగతుర్తి/నాగారం/మద్దిరాల:/తిరుమలగిరి/నూతనకల్/అర్వపల్లి : నియోజకవర్గంలోని పలు మండలాల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం పలు పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాల్లో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన గొప్ప విషయాలను పలువురు నాయకులు వివరించారు.



తుంగతుర్తిలోని కేజీబీవీలో...



నాగారం: కేజీబీవీలో....



అర్వపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో



తిరుమలగిరిలో... నాయకులు



అర్వపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న ప్రశాంత్

సమస్యల పరిష్కారంలో నిరంతర పోరాటం

అర్వపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యూటీఎఫ్ ముందుండి నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ మన్నె యాదగిరి అన్నారు. బుధవారం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం టీఎస్ యూటీఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పటేల్ కృష్ణారెడ్డి, డి.బాలాజి, ఎన్.వెంకన్న, ఆర్.రమేష్‌నాయక్, కె.సత్తయ్య, డి.సత్యనారాయణ, ఎల్.సైదులు, సునితారాణి, శ్రీనివాస్, స్నేహలత పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

నూతనకల్: టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ అరుణజ్యోతి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో టీపీటీఎఫ్ ముందుండి పోరాడుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిలకర చంద్రమౌళి, మల్లారెడ్డి, శివయ్య, సుధాకర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు

మద్దిరాల: మండల పరిధిలోని గోరంట్లలో మంగళవారం రాత్రి మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పేరబోయిన వెంకటయ్య మృత దేహాన్ని పార్టీ జిల్లా నాయకుడు తొట్ల ప్రభాకర్‌గౌడ్ సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎకార్యక్రమంలో పూలోజు సైదులు, సోమిరెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత

నాగారం: పాడిరైతులు తప్పక ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తుంగతుర్తి మధర్‌డైరీ మేనేజర్ గాయని నాగనాథ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన పాడిరైతు పులగూరి మోహన్‌రెడ్డి ఇటివల అనారోగ్యంతో మృతి చెందటంతో బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు మధర్‌డైరీ నుంచి మంజూరైన రూ.5 వేల చెక్కును పంపిణీ చేసి మాట్లాడారు. మధర్‌డైరీలో పా లుపోస్తున్న పాడిరైతుల పిల్లలు పదోతరగతిలో ప్రతిభ చాటిన పిల్లలకు రూ.5వేల చొప్పున ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, పాలసొ సైటీ చైర్మన్ పుల్లగూరి వెంకట్‌రెడ్డి, సత్తయ్య, వెంకన్న, సోములు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నూతనకల్: మండల పరిధిలోని బిక్కుమళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సర్పంచ్ కొమ్ము నాగేశ్వర్‌రావు ఒక్కొక్కరికి రూ.12వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామంలో మరుగుదొడ్లు లేని ప్రతీ ఒక్కరూ నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈ వోపీఆర్డీ నర్సింహ్మారావు, పంచాయతీ కార్యదర్శులు రాజేష్‌గౌడ్, హరికృష్ణ పాల్గొన్నారు.

బ్లాస్టింగ్‌తో తప్పిన ప్రమాదం

నాగారం: కంకర క్రషర్ క్వారీలో బాస్టింగ్ పెట్టడంతో బండరాళ్లు ఎగిసిపడి బుధవారం పెనుప్రమాదం తప్పింది. మండల పరిధిలోని వర్ధమానుకోట ఆవాసం మాణిక్యతండా సమీపంలో కంచుగట్ల గుట్ట వద్ద కంకర క్రషర్ క్వారినీ ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం తండాకు చెందిన మహిళ జాటోతు మక్కమ్మ పొలం పనిచేస్తుండగా బ్లాస్టింగ్ పేలడంతో సుమారు 30 నుంచి 40 కేజీల బండరాయి ఎగిసి వచ్చి ఆమె పక్కన పడటంతో ఆమె స్పృహ కోల్పోయింది. తండా వాసులు ఆగ్రహించి క్రషర్ మిషన్ వద్దవెళ్లి క్వారీని మూసివేయాలని ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో గిరిజనులు మల్లేష్, ధస్రూ, కృష్ణ, పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

అర్వపల్లి : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎంఈఓ బి.బాలు కోరారు. జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేజీబీవీలో జాతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు పూలే జయంతిని జరిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్ఓ విజయశ్రీని ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి. కృష్ణారెడ్డి, బా లాజి, రత్నకుమారి, సీహెచ్ఓ బిచ్చునాయక్, సత్యనారాయణ, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8 మందికి జైలు

అర్వపల్లి : నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 8మందికి జైలు శిక్ష పడిందని ఎస్సై ఎ.మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తుంగతుర్తి కోర్టుకు రిమాండ్‌కు పంపగా మూడు రోజులు జైలు శిక్ష విధించారన్నారు.

Zone Guide

తిరుమలగిరి ఎంపీడీఓగా ఉమేష్‌చారి

తిరుమలగిరి: నూతన ఎంపీడీఓగా కె.ఉమేష్‌చారి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా గ్రూపు–1లో ఉద్యోగం సాధించి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.



ఉమేష్‌చారి

గిరిజన ప్రజా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

అర్వపల్లి : గిరిజన ప్రజా సమాఖ్య (జీపీఎస్) జిల్లా కార్యవర్గంలో పలువురు నియమితులయ్యారు. తుంగతుర్తి మండలానికి చెందిన గుగులోతు సుధాకర్‌నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, అర్వపల్లి మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన రమావత్ గౌతమ్‌నాయక్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. వీరికి నియామకపు పత్రాలను బుధవారం అర్వపల్లిలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్, జిల్లా అధ్యక్షుడు లకావత్ నర్సింహులు అందజేశారు. కార్యక్రమంలో సతీష్, సైదా, వీరన్న, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్



గౌతం

అల్పాహారం ఏర్పాటు అభినందనీయం

నాగారం: పదోతరగతి విద్యార్థులకు దాతలు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని హెచ్ఎం సీహెచ్ మలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి జెడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తిరుమలగిరిలోని తిరుమల సహకార జూనియర్ కళాశాల యాజమాన్యం, విశాఖ వేణుధర్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్‌ల సహకారంతో అల్పాహారాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ జాన్‌ప్రసాద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

నాగారం: మండలంలోని నాగారం బంగ్లా వద్ద గత 20 రోజులుగా మంచినీళ్లు రాక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల బుచ్చిబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనీసం తాగడానికి కూడా నీళ్లు లేక ప్రజలు బోరు బావుల వద్ద నుంచి డ్రమ్ములలో నీటిని కొనుగోలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, రాంమూర్తి, జహీరాబీ, యాదగిరి, భద్రయ్య, వీరయ్య, రాములు ఉన్నారు.

పీహెచ్‌సీలో నూతన సంవత్సర వేడుకలు

అర్వపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యసిబ్బంది నూతన సంవత్సర వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి మోహన్, సీహెచ్ఓ బిచ్చునాయక్, హెచ్ఈ వెంకటరావమ్మ, హెల్త్‌అసిస్టెంట్లు, ఆశలు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

తిరుమలగిరి: క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 5న హైదరాబాద్‌లో జరిగే జాతీయ ప్రార్ధన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఫాస్టర్స్ జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో కర పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డానియెల్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌కు కృషి చేయాలి

నూతనకల్: ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛభారత్ కోసం కృషి చేయాలని ఎంపీడీఓ ఎండీ ఫసియోద్దిన్, సర్పంచ్ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛ మిషన్ కార్యక్రమం ద్వారా చెత్తను ఎత్తే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పభాకర్‌గౌడ్, బాబురావు పాల్గొన్నారు.